ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephones : 74212, 74343

GMANTA CIGARS
ఘంటచుట్టలు
శ్రేష్ఠమైనవి.
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ ఉష్ణశక్తికి కోర్చుదును.
Depot
N.H.R. Nagar
4 Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ,
గాంధీనగర్, హైదరాబాద్ (A. P.)

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

వెంటనే రావలయును
గొర్రెపాటి రాధాకృష్ణయ్య. వయస్సు 35 సం॥లు. నలుపు. కనుబొమల రెండిటిమధ్య గాయపు మచ్చ కలదు. అచూకీ తెల్పినవారికి తగిన బహుమతి యివ్వగలను.
రాధాకృష్ణయ్యా !
నీవు ఇంటినుండి వెళ్ళిననాటినుంచి నేను, అమ్మ, నాన్న, నీ భార్య, పిల్లలు నీ కోసం మనోవేదనతో బాధపడుతున్నాం. వెంటనే రావలసినది.
గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,
గుంటూరు.

సంపుటి 13 :: సంచిక 294 | విజయవాడ, మే 7, 1973 సోమవారం | 6 పేజీలు :: 16 పైసలు

# "ఆంధ్ర సమస్యకు రాష్ట్ర ప్రజలే పరిష్కారం కనుగొనాలి"

## ఈ విషయంలో కేంద్రం తన తోడ్పాటు మాత్రమే ఇవ్వగలదని కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

### ముందుగా ప్రజలలో ఆవేశాలు చల్లారాలని డాక్టర్ శర్మ వివరణ

బెంగుళూరు, మే 6—

ఆంధ్ర సమస్యకు పరిష్కారాన్ని ఆంధ్రులు మాత్రమే కనుగొనాలని, ఈ విషయంలో వారికి తమ తోడ్పాటు మాత్రమే లభించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ఆంధ్ర నుంచి వచ్చిన విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులు చెప్పారు. ఆంధ్ర సమస్యకు పరిష్కారం కనుగొనడానికి కేంద్రం ఇంకా ఎంతకాలం తీసుకుంటుంది? అని ఆ విలేకరి ప్రశ్నించాడు.

ఆందోళనవల్ల రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా దెబ్బతిన్నవని కూడ ఆ విలేకరి చెప్పాడు.

అట్టి సమస్యలను ప్రజల ఆవేశాలు తొలగకావడం దురదృష్టకరమని, అటువంటి పరిస్థితులలో ఎవరూ ఎట్టి సూచనలు చేయజాలరని డాక్టర్ శర్మ అన్నారు. ముందుగా ఆ సమస్యను ఆవేశాలనుంచి విడదీయాలని, అప్పుడే దాన్ని ప్రజలు సరియైన దృక్పథంతో చూడగలరని కాంగ్రెసు అధ్యక్షుడు పేర్కొన్నారు.

ఆ సమస్యపై ఎట్టి నిర్ణయాన్ని గైకొనడానికైనా ముందు ఆవేశాలు లేని ప్రశాంత వాతావరణం నెలకొనడం అవసరమని శ్రీమతి గాంధి వివరించారు. దేశం అనేకం కొరత వంటి ప్రధానమైన సమస్యలను ఎదుర్కొంటున్నదని శ్రీమతిగాంధి చెప్పారు.

ఒకప్పుడు రాష్ట్ర విభజనకు వ్యతిరేకించిన వాడ ఇప్పుడు రాష్ట్ర విభజనను ఎందుకు కోరుతున్నారో తనకు అర్థం కావడం లేదని ప్రధాని అన్నారు.

### "పాకిస్తాన్‌తో సత్సంబంధాలను కోరుతున్నాము"

డాక్టర్ ఎస్.డి. శర్మ ఉద్ఘాటన

బెంగుళూరు, మే 6—

పాకిస్తాన్‌తో ఇండియా సత్సంబంధాలను కోరుతున్నదని, రెండు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొన్న పక్షంలో రెండు దేశాలు దారిద్ర్య నిర్మూలనకు కృషి చేయవచ్చునని డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

దక్షిణ మండలం కాంగ్రెసు మహాసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఉపఖండంలో ఉద్రిక్తత కొనసాగేటట్లు చూడాలని కొన్ని అగ్రరాజ్యాలు వాంఛించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

### రాయపూర్‌లో ఏడుగురు ఆంధ్రుల అరెస్టు

#### లక్షా 26 వేల దొంగనోట్లు పట్టివేత

రాయపూర్, మే 6— రాయపూర్ పోలీసులు గతరాత్రి ఒక అంతరాష్ట్ర దొంగ కరెన్సీ నోట్ల ఉత్పత్తిదార్ల జట్టులోని సభ్యులుగా చెప్పబడుతున్న ఏడుగురిని అరెస్టుచేసి వారి వద్దనుంచి మొత్తం 1,26 లక్షల రూపాయలు విలువ చేసే దొంగనోట్లను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ ఏడుగురు ఆంధ్ర నుంచి వచ్చి లక్ష రూపాయలు విలువ చేసే అసలు కరెన్సీ నోట్లకు దొంగ కరెన్సీ నోట్లు మారకం చేస్తుండగా వారిని అరెస్టు చేయడం జరిగింది.

దొంగ కరెన్సీ నోట్ల ఉత్పత్తిదార్ల జట్టు కార్యకలాపాల గురించి ఈ రాష్ట్రపోలీసులు పూర్తి దర్యాప్తు జరపారని ఈ విషయంలో ఆంధ్ర పోలీసులతో సమన్వయం చేయడం పెట్టుకొనివున్నారని రాయపూర్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పురన్ బత్ర నేడు ఇక్కడి పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

### జూన్ 29 న "ఉస్మానియా" మెట్రిక్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, మే 6— ఉస్మానియా మెట్రిక్ (10 వ తరగతి) పరీక్షలు వచ్చే నెల 29 వ తేదీనుంచి జరుగుతాయి.

ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు 1972-73 వ సంవత్సరపు మెట్రిక్ పరీక్షకు (కొత్త రూల్స్) నిర్ణయించిన సిలబస్ ఆధారంగా పరీక్ష ఇవ్వవలసివున్నది.

### ఆంధ్రప్రదేశ్ విభజనసమస్య

#### ప్రధాని ఇందిర వివరణ

అగ్రా, మే 6— ఆంధ్రప్రదేశ్ విభజన సమస్యపై తాను ఎట్టి నిర్ణయానికి రాలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆమె నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఒక రాష్ట్రాన్ని విభజించినంత మాత్రాన దేశం బలహీనమగిందని తాను భావించడంలేదని ఆమె అన్నారు. ఏమైనా ప్రజలలో ఆవేశాలు పెరిగివున్న తరుణంలో తాను ఎట్టి నిర్ణయ గైకొనజాలనని ప్రధాని చెప్పారు.

నైజీరియా విదేశాంగమంత్రి డాక్టర్ అరికోపో న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో చర్చలు జరిపినప్పటి దృశ్యం

### "పార్టీ నాయకత్వంనుంచి శ్రీ పి. వి. వైదొలగితే అంతా సమసిపోతుంది"

#### ఆంధ్ర కాంగ్రెసు కేంద్ర కార్యాచరణ సమితి తీర్మానం

సాధారణ పరిస్థితి నెలకొన్నప్పటికి రాష్ట్ర విభజనకు కేంద్రం చర్యలు గైకొనకపోవడం విచారకరమని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 6—

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వం నుంచి శ్రీ పి. వి. నరసింహారావు వైదొలగితే "అంతా సద్దుమణుగుతుంది" అని ఆంధ్ర కాంగ్రెసు కేంద్ర కార్యాచరణ సమితి ప్రధానకార్యదర్శి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు నేడిక్కడ ప్రకటించారు.

నిన్న, నేడు ఇక్కడ సమావేశమైన ఆంధ్ర కాంగ్రెసు కేంద్ర కార్యాచరణ సమితి శ్రీ నరసింహారావు పొరపాట్లను ఎత్తిచూపి ఒకదానితరువాత మరొకటి వేర్కొంటూ, ఆయనను తీవ్రంగా విమర్శిస్తూ సుదీర్ఘమైన తీర్మానం ఆమోదించింది.

శ్రీ నరసింహారావును కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా గుర్తించరాదని ఆ తీర్మానంలో కేంద్రాన్ని కోరారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడానికి, చిత్తశుద్ధి తీర్మానం చేయకు తాము కాంగ్రెసు సంస్థను వదలివెయడానికి వెళ్ళేందుకు ఒత్తిడి చేయకుండా రాష్ట్ర విభజనను కేంద్రం అంగీకరించగలదన్న అశాభావాన్ని మరొక తీర్మానంలో వ్యక్తపరిచారు.

మామూలు పరిస్థితులు నెలకొన్నప్పటికి రాష్ట్ర విభజనకు అనుగుణమైన ఎట్టి చర్యను కేంద్రం గైకొనడంలేదు. ఈ సమావేశం తన విచారాన్ని వ్యక్తం చేసింది.

#### తిరిగి ఉద్యమానికి సన్నాహాలు

అవసరమైతే తిరిగి ఉద్యమం ప్రారంభించడానికి ప్రజలను సమాయత్తి పరచవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేశారు.

ప్రతిజిల్లాలోను ఎ. కె. కె. ఎస్. కాపులను ఏర్పాటు చేసేందుకు జిల్లా పరిషత్తు అధ్యక్షులకు ఈ సమావేశం అధికారమిచ్చింది.

తీర్మానాన్ని పత్రికలవారికి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు వివరించిన తర్వాత మీరు కాంగ్రెసులో వున్నట్లా లేనట్లా అని ఒక విలేకరి ప్రశ్నించగా "మాకు తెలియదు. ఈ విషయం కేంద్ర నాయకులు చెప్పాలి" అని ఆయన సమాధానం చెప్పారు.

మిల్కీ విజయనల విషయంలో ఎట్టి పరిణామాన్నైనా ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నదని శ్రీ నరసింహారావు ప్రకటించి వుండినం నంతనే రాజధాని నగరంలో తమను విచారణకు గురిచేస్తున్నారని ఆంధ్రులు భావించారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

#### పంచసూత్ర పథకం

పంచసూత్ర పథకాన్ని శ్రీ నరసింహారావు రూపొందించారని, అది కాంగ్రెసు ప్రతిష్ఠను, దేశ నాయకుల గౌరవాన్ని దెబ్బతీసిందని అందువల్ల శ్రీ నరసింహారావు విభజన ఉద్యమానికి నీళ్ళు నాటారని ఆ తీర్మానంలో ఆరోపించారు.

శ్రీ నరసింహారావు విభజన ఉద్యమానికి కారకుడని అందువల్ల ఆయన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వాన్ని వదులుకొనాలని శ్రీ కృష్ణమూర్తి నాయుడు పదే పదే చెప్పగా "మీరు కోరేది విభజనే కదా" అని ఒక విలేకరి ప్రశ్నించారు.

ఆయన పోతే అంతా పోతుందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెప్పగా, అక్కడేవున్న మరొక మాజీమంత్రి శ్రీ దుర్గా సుబ్బారాయుడు జోక్యం చేసుకొని శ్రీ కృష్ణమూర్తినాయుడు అభిప్రాయం సరికాదని అన్నారు.

"కేంద్ర నాయకుల ప్రోత్సాహంతో శ్రీ నరసింహారావు రాష్ట్ర సమగ్రతను పరిరక్షించేందుకు బలాన్ని సమీకరిస్తున్నారు. ఈ దుర్య మమ్మల్ని రెచ్చగొడుతున్నది. అందుకే ఆయన నాయకత్వం నుంచి వైదొలగాలి. ఆయన అసలు విభజనవాది" అని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

ఒక విలేకరి : మీకు తానన సభ్యులం, ప్రజల మద్దతు కలదంటున్నారుకదా? ఆయనను ఎందుకు దించివేయకూడదు ?

శ్రీ కృష్ణమూర్తి నాయుడు నవ్వుతూ ఇలా అన్నారు : సమయం వచ్చినప్పుడు ఆ పని చేస్తాము. కాపీ. కథ అదికాదు. ఒక విలేకరి : మరి మీ కథ ఏమిటో చెప్పండి ?

విలేకరులతో శ్రీ నాయుడు : మీ కథ ఏమిటో చెప్పండి?

ఒక విలేకరి : మీ కథంతా తెలుసుకోవడం

(మిగతా 3 వ పేజీలో)

### ఉష్ణోగ్రత

హైదరాబాద్, మే 6—

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 105.8 ఫారిన్‌హైట్ డిగ్రీలు.

### కౌలుదార్లకు భూమిపై యాజమాన్యపు హక్కు

#### త్వరగా శాసనాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, మే 6— కౌలుదార్లకు తాము సాగుచేస్తున్న భూమి పై యాజమాన్యపు హక్కు కల్పించడానికి వీలుగా శాసనాలు చేయాలని రాష్ట్రాలను ప్లానింగ్ కమిషన్ కోరింది. ఒక నిర్ణీతకాలంలో ఈ శాసనాలు రూపొందించాలని ఆదేశించారు.

అయిదవ ప్రణాళికాకాలంలో భూసంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ మార్గదర్శకసూత్రాలను పంపింది. అందులో కౌలుదార్లకు సంబంధించిన రికార్డులను తయారు చేయడంతో సహా పెక్కు కార్యక్రమాలు వున్నాయి.

మిగులు భూమిని 12 నెలల లోపుగా భూమిలేని పేదలకు పంపిణీచేయాలని, ఆ భూములు పొందినవారికి వ్యవసాయ పరికరాలు, వ్యవసాయానికి పెట్టుబడి అందచేయాలికూడా ప్లానింగ్ కమిషన్ సూచించింది.

1972 జూలైలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయాల ప్రాతిపదికగా కేంద్రంచేసిన సూచనలకు అనుగుణంగా కొన్నిరాష్ట్రాలు తమ భూతనుఖాల పరిమితి చట్టాలను ఇంకా సవరించ వలసివుంది.

దేశంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెసు వర్కింగ్ కమిటి ఇటీవల ఆమోదించిన తీర్మానంలో భూసంస్కరణల అమలుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, భూసంస్కరణల అమలుపై అధికారులకు సహాయపడడానికి గ్రామ, స్థానికస్థాయిలో అనధికార సంఘాలను ఏర్పాటుచేయాలని ట్రిబ్యునల్స్ ఏర్పాటుచేయాలని సూచించింది.

భూ సంస్కరణల అమలులో నిజాయితీ కొరవడ్డం వుండరాదని, ఎందువల్ల నంటే నిజాయితీతో పేదలకు త్వరగా పరిష్కారం కాదోవని, పరిపాలనా సంబంధమైన ట్రిబ్యునల్స్ ద్వారా మాత్రమే ఈ తగాదాలు త్వరగా పరిష్కారం కాగలవని ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాలకు వ్రాసింది.

పేదలకు సంబంధించిన ఈ తగాదాలను అక్కడి అక్కడే పరిష్కరించాలని కూడా ప్లానింగ్ కమిషన్ సూచించింది.

భూ సంస్కరణలు సమర్థంగా అమలు జరిగేదానికి బదులుగా, నిష్పక్షపాతమైన రాజకీయ దృక్పథం అవసరమని కమిషన్ పేర్కొన్నది. పరిపాలనా యంత్రాంగం పటుదలతో, ఉత్సాహంతో, సమర్థంగా నిర్వహించిన పక్షంలో భూ సంస్కరణలను గట్టిగా అమలు జరపవచ్చునని ప్లానింగ్ కమిషన్ పేర్కొన్నది.

హక్కుల రికార్డులను తయారుచేయడానికి, భూతనుఖాల పరిమితి చట్టాలను, కౌలుదారి హక్కుల చట్టాలను అమలుజరపడానికి, కొత్తగా భూమి పొందినవారికి తగు ఆర్థిక సహాయంచేయడానికి అయిదవప్రణాళికలో తగు మొత్తం కేటాయించాలని కూడా ప్లానింగ్ కమిషన్ సూచించింది.

### డేవిస్ కప్ పోటీలు

### ఇండియా ఓటమి

#### ఇంటర్ జోన్ ఫైనల్స్‌కు ఆస్ట్రేలియా చేరిక

మద్రాసు, మే 6— నేడిక్కడ ముగిసిన తూర్పు మండలం డేవిస్ కప్ ఫైనల్స్ నిపరి రోజు ఆటలో ఇండియాపై ఆస్ట్రేలియా విజయం సాధించింది.

ఆస్ట్రేలియా నాల్గుపాయింట్స్ సాధించగా ఇండియా ఒకటి మాత్రం సంపాదించలేక పోయింది.

జాన్ న్యూకాంబ్ విజయ అమృతరాజ్ మధ్య జరిగిన కడపటి రివర్స్ సింగిల్స్‌లో చెరి ఒక సెట్ గెలుపొందినతరువాత ఆటను వదలి వేశారు.

అండర్సన్‌కు బదులుగా వచ్చిన జాన్ కూపర్ 4-6, 6-0, 4-6, 6-1 స్కోర్లతో మొదటి రివర్స్ సింగిల్స్‌లో ప్రేమ్‌జిత్ లాల్‌ని ఓడించారు.

న్యూ కాంబ్, విజయ అమృతరాజ్ మధ్య జరిగిన మరొక రివర్స్ సింగిల్స్ 12-10, 3-6 స్కోర్లవద్ద ఆపివేశారు.

ఇంటర్‌జోన్ ఫైనల్స్‌లో ప్రవేశించడానికి యూరోపియన్ సెక్షన్-బి లో గెలుపొందిన దేశంతో ఆస్ట్రేలియా అడవలసి వుంది.

పదవన్ రైల్వే జనరల్ మేనేజర్‌గా మే అయిదవ తేదీన శ్రీ వి. రామనాథన్ పదవీ బాధ్యతలను స్వీకరించినట్టు మద్రాసు వార్త.

### పార్టీ సమైక్యాన్ని విచ్ఛిన్నంచేయడానికి యత్నించే వారిపై కఠిన చర్యలు

#### కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శర్మ హెచ్చరిక

బెంగుళూరు, మే 6— పార్టీ విధానాలను నమ్మి చేయడానికి, పార్టీలోనేవుంటూ పరైక్యతను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించేవారిపై కాంగ్రెసుపార్లమెంటరీబోర్డు గట్టి చర్యలు గైకొనగలదని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ నేడిక్కడ హెచ్చరించారు.

ఆయన నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలలోను, కార్యక్రమంలో సుపరిపాలనలో వారు పార్టీలో చేరకుండా నిరోధించడానికి తగినట్టుగా పార్టీ నియమావళిని సవరించగలమని అన్నారు.

కడదిన ఎన్నికల తర్వాత చాలా మంది పార్టీలో చేరారని. వీరిలో కొంతమంది పదవీద్వేషంతో చేరగా, మరి కొంతమంది స్వార్థంతో అధికార పక్షంలో వుండడం మంచిదని చేరారని డాక్టర్ శర్మ తెలియజేశారు.

పార్టీలోను, ప్రభుత్వంలోను పదవులలో వున్న కాంగ్రెసు వాదులు పార్టీ గౌరవ ప్రతిష్ఠలను కాపాడే విధంగా వ్యవహరించాలని డాక్టర్ శర్మ అన్నారు.

ఏ మంత్రి విషయంలోనైనా ప్రజాజీవితంలో ఆయన నడవడిపై వచ్చిన ఆరోపణలలో ఏ మాత్రం నిజం వున్న దాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం తీవ్రమైన విషయంగా పరిగణించగలదని ఆయన అన్నారు.

కడదిన జనరల్ ఎన్నికలలో 56 మంది మంత్రులకు పార్టీ టిక్కెట్లు నిరాకరించడం జరిగిందని డాక్టర్ శర్మ చెప్పాడు.

పోషకవిధంపై జరుగుతున్న పోరాటంలో మందిగింపజేయడానికి కొంతమంది స్వార్థపరులు యత్నిస్తున్నారని. వారిపట్ల అప్రమత్తతతోవుండాలని ఆయన అన్నారు.

కాంగ్రెసు విధానాలను నమ్మి చేయడానికి, పరైక్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి యత్నించే అతివాద శక్తులపికూడా తగు చర్య గైకొనగలమని ఆయన ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

పార్టీలో పరైక్యత అవసరమని, అటువంటి సందర్భాలలో వర్గతత్వాలను ప్రోత్సహించే వారిపట్ల జాగరూకతతో వుండాలని ఆయన అన్నారు.

#### మైసూర్ మంత్రివర్గంపై ఫిర్యాదులు

మైసూర్ మంత్రివర్గం అభ్యుదయ సంస్కరణలను సరిగా అమలుజరపడం లేదని ఫిర్యాదు చేస్తూ కొంతమంది తనకు మైసూరాండం సమర్పించారని డాక్టర్ శర్మ తెలియచేశారు.

కొంతమంది మంత్రులకు ప్రజలతో సంబంధాలులేవనికూడా ఆ మెమొరాండంలో ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు.

మంత్రులపై వ్యక్తిగతంగా ఏవైనా ఆరోపణలు కలవా? అని ప్రశ్నించగా ఆ మెమొరాండాన్ని తనకు కొంతమంది అందచేశారని. దాన్ని తాను పూర్తిగా పరిశీలించడానికి వెళ్ళేముందు దాన్ని బహిరంగపరచలేనని డాక్టర్ శర్మ తెలియజేశారు.

ఏమంత్రిపైన ఆయన ఆరోపణలు వచ్చినపక్షంలో పార్టీ కేంద్ర నాయకత్వం వాటిని జాగ్రత్తగా పరిశీలించి తన నిర్ణయాన్ని ప్రకటించగలదని డాక్టర్ శర్మ పునరుద్ఘాటించారు.

మరి కొంతమంది తనను కలుసుకొని ఉప్పు మంత్రివర్గం పార్టీ కార్యక్రమాన్నుంచి తప్పుకుండా ఆపులు జరుపుకున్నట్లు చెప్పారని డాక్టర్ శర్మ తెలియజేశారు.

మైసూర్‌లో కాంగ్రెసు ప్రభుత్వం సరిగానే వ్యవహరిస్తున్నదని ఆయన చెప్పారు.

#### ఆంధ్రప్రదేశ్ సమస్య

ఆంధ్రప్రదేశ్ సమస్యను గురించి అడిగినప్రశ్నలకు సమాధానమిస్తూ ఆంధ్ర సమస్యను ముగుడు కేంద్ర నాయకులు శ్రీ జగ్జీవన్‌రామ్, వై. బి. చవాన్, శ్రీ పక్రుద్దీన్ అలీ అహమ్మద్ పరిశీలిస్తున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

### గనికప్పుకూలి నల్గురి దుర్మరణం

ధన్‌బాద్, మే 6 — భారత్ కోకింగ్ కోల్ కంపెనీకి చెందిన దక్షిణ ఏకారాలోని బొగ్గుగనిలో కప్పుకూలి నల్గురు కార్మికులు మరణించారు. మరొక కార్మికుడు గాయపడ్డాడు.

ఈ సంఘటనపై దర్యాప్తు జరపవలసిందిగా గనుల భద్రతా వ్యవహారాల డైరెక్టరేట్ ఉత్తర్వు చేసింది.

### ఇస్లామాబాద్‌లో బెంగాలీల నిర్బంధం

ఇస్లామాబాద్, మే 6— ఇస్లామాబాద్‌లో గతరాత్రి కొన్ని వందలమంది ప్రజలను నిర్బంధించారు.

బెంగాలీలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలోని వారిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

వీరిలో అధిక సంఖ్యాకులు మాజీ ఉద్యోగులు. వీరిని అరెస్టు చేయడానికిగల కారణం వెంటనే తెలియరాలేదు.

గత అర్ధరాత్రి అంతా నిద్రలో వుండిగా ఇళ్ళనుంచి బయటకు రావలసిందిగా వారిని ఆదేశించారు.

పెక్కు బస్సులు, ట్రక్కులలో వారిని ఇస్లామాబాద్ సెంట్రల్ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. బస్సులపై సూటుకేసులు కనవచ్చాయి.

ప్రభుత్వ క్వార్టర్స్‌లో వుంటున్న మాజీ బెంగాలీ ఉద్యోగులను ఆ క్వార్టర్స్ ఖాళీ చేయవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం లోగడ ఆదేశించింది. ఆ దేశాలకు అనుగుణంగా వారిని అక్కడినుంచి పోలీసులు తీసుకొని వెళ్ళినట్టు భావిస్తున్నారు.

నగరం మధ్యకువచ్చే రోడ్లపైన ఎట్టి రాకపోకలు జరగకుండా పోలీసులు నిరోధిస్తున్నారు.

ఇస్లామాబాద్‌లో దాదాపు వెయ్యిమంది బెంగాలీ ఉద్యోగులు, వారి కుటుంబాలవారు వున్నారు. వారందరూ బంగ్లాదేశ్ తిరిగి వెళ్ళడానికి తమ సుముఖతను తెలియచేశారు.

కొన్ని వేల మంది బెంగాలీలు దొంగతనంగా ఆఫ్ఘనిస్థాన్ వారివోయినట్టు భావిస్తున్నారు.

పాకిస్తాన్‌లో 157 వేల మంది బెంగాలీలు కలరని, వీరిలో ఎక్కువ భాగం కరాచీలో వున్నారని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం అంచనా వేసింది.

### రష్యాచే కొత్త కాస్మాస్ ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, మే 6— సోవియట్ యూనియన్ నిన్న మరొక కృత్రిమ ఉపగ్రహాన్ని 566 కాస్మాస్‌ను ప్రయోగించినట్టు టాస్ పేర్కొనింది.

అంతరిక్ష పరిశోధనలు కొనసాగించడానికి ఉద్దేశించిన ప్రయోగాలలో ఇదొకటని సోవియట్ వార్తా సంస్థ పేర్కొన్నది.

అయిదో తనమే ఆడజన్మకు
అన్నివరాలను మించింది.
ఆవరాన్ని తెచ్చిన
మగువే మగవానికి
ఆరవప్రాణం
అవుతుంది.
చూడండి!
దక్షిణ ఇంటర్‌నేషనల్
దేశోద్ధారకులు
సమర్పణ
నిర్మాత: U. విశ్వేశ్వరరావు దర్శకత్వం C.S. రావు
VIJAYA

1973 మే 7 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
వైశాఖ శుద్ధ పంచమి
పంచమిః సా॥ 3_22
అశ్విని: ఉ॥ 10.00
వర్జ్యం: రా॥ 9.14 నుంచి 10.44వరకు

* * *

1973 మే 8 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
వైశాఖ శుద్ధ షష్ఠి
షష్ఠి: మ॥ 1_08
పునర్వసు: ఉ॥ 8_30
వర్జ్యం: సా॥ 4_04 నుంచి 5_35 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయి"

# 'విద్యుత్ కోతకు ఉద్యోగులు బాధ్యులు కారు'

బరోడా, మే 6— పెట్రోలు, సహజవాయువుల వంటి ఉద్యోగుల విందవల మేరకు పని ఉద్యమం ప్రారంభించడం వల్ల గత నెలలో 50 శాతం విద్యుత్ కోత విధించవలసి వచ్చిందని చేసిన ఆరోపణను ఆ ఉద్యోగుల మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ జి. బి. వరదాకర్ నేడు ఖండించారు.

నే డిక్కడ చేసిన ఒక ప్రకటనలో ఆందోళనవల్ల ఉత్పత్తి దెబ్బ తినలేదని ఆయన తెలియజేశారు.

గుజరాత్ రాష్ట్రంలో ప్రస్తుతంవున్న రాజకీయ మార్పు తగాదాలలో ఉద్యోగులను బలి పశువులను చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# దామోదరం సంజీవయ్య — దళిత ప్రజల నాయకుడు

సౌజన్యమూర్తి, పేదల పెన్నిధి, మానవతకు మణిపూస అయిన స్వర్గీయ దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞావంతుడు. ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నేడు రాష్ట్ర ప్రజలు తమ ప్రియతమ నాయకుని సేవాతత్పరతను, అకుంఠిత దీక్షను వినమ్రులై సంస్మరిస్తున్న తరుణంలో శ్రీ సంజీవయ్య ప్రతిభా విశేషాలను, దళిత ప్రజల అభ్యున్నతి కోసం ఆయన విరామయంగా కొనసాగించిన కృషిని నేటి యువతరం సంస్మరించడం సముచితం.

శ్రీ సంజీవయ్య పేదరికంలో పుట్టాడు. పేదవానిగానే పెరిగి, తన రాజకీయ జీవితాన్ని పేదవానిగానే నిర్వహించాడు. తుదకు పేదవానిగానే తనువు చాలించాడు. అందువల్లనే కాబోలు పేదప్రజలు, దళిత జాతులవారు, వెనుకబడిన తరగతులవారు తాము ఏ పార్టీకి చెందినప్పటికి, శ్రీ సంజీవయ్య తమ గ్రామంలో అడుగిడగానె పార్టీ విభేదాలను విస్మరించి, తమ హృదయాభిషేకతో నీరాజనం పట్టి స్వాగతం చెప్పారు.

తక్కిని రాజకీయ జీవితానికి పుష్కలమైన బాల్యార్య సంపద అవసరమన్న భావన సరి కాదని శ్రీ సంజీవయ్య జీవితం రుజువుచేసింది.

## బాల్యదశ

కర్నూలుజిల్లా, కర్నూలు తాలూకా, పెసపాడు గ్రామంలో ఒక విడుపేద కుటుంబంలో 1921 సం॥ డిసెంబరి 14 వ తేదీన శ్రీ సంజీవయ్య జన్మించాడు.

ఆయన తండ్రి శ్రీ మునియ్య. తల్లి శ్రీమతి సుంకులమ్మ. పుట్టిన మూడవ నాడే తండ్రిని కోల్పోయిన సంజీవయ్యపై ఆయన తల్లి ఎన్నో ఆశలు పెట్టుకొని పెంచి పెద్దచేసింది. పిన్న వయస్సు నుంచి శ్రీ సంజీవయ్యలో ప్రస్ఫుటంగా కానవచ్చిన ప్రతిభావిశేషాలవలన ఆయన పెత్తండ్రి అవేక విధాల ఆదుకొన్నారు.

చిరుత ప్రాయంలో ఒకచేతి పుస్తకాలు, రెండవ చేత తడిమూట పట్టుకొని స్కూలుకు పోవడానికి అయిదుమైళ్ళు తిరిగి యిల్లు చేరుకోడానికి అయిదు మైళ్ళు అనుదినమూ అయిన నడుస్తూవుండే. చూచే వాళ్ళకు గుండె తరుక్కుపోయేది కాని, దరిద్రదేవత దయాళువు కాదు గదా.

పెదపాడు— కర్నూలు బాట నిర్మానుష్యంగా ఉండేది. తన శ్రమను మరచిపోవడానికి, తన వెంట తోడు ఎవ్వరు రావడం లేదన్న భయాన్ని పారద్రోలడానికి ఆయన ఎలుగెత్తి గ్రామ్యంగా పద్యాలు పఠిస్తూ, నడక సాగించేవారు. కళాశాల దశలో గాయకుడుగా, నటుడుగా రాణించడానికి ఈ అనుభవం తోడ్పడిందనే చెప్పాలి.

నాలుగవ తరగతినుంచి ఎస్. ఎస్. ఎల్. సి. వరకు కర్నూలులో చదివాడు. అప్పటివరకు దినం నడిమైళ్ళదూరం కాలినడక ఆయనకు తప్పనే లేదు.

ఈ విద్యార్థి దశలో శ్రీ సంజీవయ్య జీవితంలో ఒక చిత్ర సంఘటన జరిగింది. ఒకనాటి సాయం సమయంలో శ్రీ సంజీవయ్య మామూలు బాటన కర్నూలు పాఠశాలనుంచి గృహోన్ముఖులౌతున్నాడు. సూర్యాస్తమయం అయిపోయి చీకటి అలుముకొంటోంది. దారిలో అకస్మాత్తుగా ఒక సాధువు కనిపించి శ్రీ సంజీవయ్యను పలుకరించాడు. "బాబూ, నీలో ఒక దివ్యవర్చస్సు కనిపిస్తోంది. పూర్వజన్మలో నీవు ఒక మహాయోగివి. కొన్నికారణాలు వల్ల ఈ జన్మలో దరిద్రదశను అనుభవిస్తున్నావు. అయితే నీకు మంచి భవిష్యత్తు ఉన్నది. అత్యున్నత స్థాయిలో జీవిస్తూ, యోగ హృదయంతో ప్రజలను ఆకర్షిస్తావు. నీ ఆయువు మాత్రం పరిమితమైనదే" అని ఆ సాధువు చెప్పాడు.

1935లో శ్రీ సంజీవయ్య ఎస్.ఎస్.ఎల్.సి పాసయ్యాడు. తర్వాత అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియెట్ తరగతిలో చేరాడు. ఒక చిన్న గదిలో అదేకు వుంటూ నెలకు ఎనిమిది రూపాయలిచ్చి భోజనం చేస్తూ కళాశాల జీవితాన్ని వెళ్ళదీశారు.1942 లో ఆయన బట్టభద్రులయ్యాడు.

## ఉద్యోగం

శ్రీ సంజీవయ్య పట్టభద్రులైన రోజులలో దేశంలో రేషనింగ్ అమలులో వున్నది. కుటుంబ

ఆర్థిక పరిస్థితులు కారణంగా ఉన్నతవిద్యాకాంక్షకు స్వస్తిచెప్పి ఆయన సివిల్ సప్లయిల శాఖలో గుమాస్తాగా చేరాడు. కొద్దికాలంలోనే సివిల్ సప్లయిల ఇన్‌స్పెక్టరైనాడు.

న్యాయశాస్త్రంలో ప్రథమ శ్రేణి సంపాదించి, మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా ఎన్‌రోలు అయ్యాడు.

## రాజకీయాలలో ప్రవేశం

ఆరోజులలో భారతదేశం నూతన రాజ్యాంగాన్ని రూపొందించుకొంటున్నది. విద్య, వినయము, సౌశీల్యములతో వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొన్న శ్రీ సంజీవయ్యను ఒక యువ నాయకుడుగా అగ్రనాయకులు గుర్తించి, 1950లో పార్లమెంటు సభ్యత్వం ఇచ్చారు.

1951లో భారత రాజ్యాంగ చట్టం అమలులోకి వచ్చింది. వయోజన ఓటింగు హక్కులతో 1952లో ప్రప్రథమంగా జరిగిన సాధారణ ఎన్నికలలో శ్రీ సంజీవయ్య మద్రాసు శాసనసభకు ఎన్నికైనాడు.

## రాజాజీ మంత్రివర్గం

అప్పటి మద్రాసు శాసనసభ కాంగ్రెసు పార్టీకి శ్రీమాన్ రాజాగోపాల్‌చారి నాయకుడు. శ్రీ సంజీవయ్యకు గల మేధాశక్తిని గుర్తించి రాజాజీ ఆయనను తన మంత్రివర్గంలో సహకార, గృహ

శ్రీ
## ఎ. చక్రపాణి

నిర్మాణ శాఖల మంత్రిగా నియమించారు. అప్పటికి శ్రీ సంజీవయ్య వయస్సు ముప్పయి మించలేదు.

## ప్రకాశం మంత్రివర్గం

1953లో మొట్టమొదటి ఆంధ్రుల తపస్సు ఫలించి, ఆంధ్ర ప్రాంతం ఏర్పాటు చేయడానికి కేంద్రం సమ్మతించింది. ఆంధ్ర కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక కావడము. శ్రీ సంజీవరెడ్డి కోర్కెపై ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం ముఖ్యమంత్రిగా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగాయి. ప్రకాశం మంత్రి వర్గంలో రాంఫిక సంక్షేమ, ఆరోగ్యశాఖలు శ్రీ సంజీవయ్యకు అప్పగించారు. ఈ మంత్రిత్వ శాఖలను కడు సమర్థతతో నిర్వహిస్తూ, నవ్యాంధ్ర నిర్మాణంలో విశ్వరూపంగా కృషిచేశారు.

1954 లో శ్రీ ప్రకాశం మంత్రివర్గం పతనమైంది. 1955 లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. శ్రీ సంజీవయ్య ఎమ్మిగనూరు నియోజకవర్గంనుంచి 20 వేల మెజారిటీతో తిరిగి శాసనసభకు ఎన్నికై డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో రవాణా, వాణిజ్య పన్నులు, సహకారశాఖ మంత్రిగా చేరాడు.

ఈ ఎన్నికలకు పూర్వమే 1954 మే 7వ తేదీన శ్రీమతి కృష్ణవేణితో శ్రీ సంజీవయ్య వివాహం జరిగింది. తెలంగాణాకు అధ్యక్షుడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల సమైక్యతకు ఆయన చిహ్నం కాబోగిరనే చెప్పాలి.

1956 నవంబరు ఒకటవ తేదీన ఆంధ్ర రాష్ట్రానికి తెలంగాణా ప్రాంతాన్నిచేర్చి ఆంధ్రప్రదేశ్‌గా కేంద్రం ఏర్పాటు చేసింది. శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభా పార్టీ నాయకుడుగా ఎన్నికైనాడు. శ్రీ సంజీవరెడ్డి మంత్రి వర్గంలో రాష్ట్ర సంస్థలు, కార్మిక సమస్యల మంత్రిగా శ్రీ సంజీవయ్య నియమితులైనారు.

## ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య

1960 జనవరిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైనందున రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీపడి తీవ్రంగా ప్రచారం చేయసాగారు. తుదకు రాజీగా శ్రీ సంజీవయ్యను కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

1962లో తిరిగి సాధారణ ఎన్నికలు జరిగాయి. కొడుమూరు నియోజకవర్గంనుంచి శ్రీ సంజీవయ్య 7వేలవోటు మెజారిటీతో శాసనసభకు ఎన్నికైనాడు.

ఈ పరిస్థితిలో కాంగ్రెసు అధ్యక్షులుగా వుంటున్న శ్రీ సంజీవరెడ్డి పేరును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి పండిత జవహర్‌లాల్ నెహ్రూ సూచించి ఆయనను కాంగ్రెసు అధ్యక్ష పదవినుంచి విముక్తుని చేశారు.

1962 జూన్ 6వ తేదీన కాంగ్రెసు అధిష్ఠాన వర్గం సమావేశమై శ్రీ సంజీవయ్యను అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

సమాజంలో అట్టడుగున పడివున్న ఒక హరిజన కుటుంబంలో పుట్టిన వ్యక్తి అఖిలభారత స్థాయిలో నాయకుడు కాబోగిన తరుణ శ్రీ సంజీవయ్యకే దక్కింది. కుల,మత,వర్గ ప్రసక్తిలేని నవసమాజ నిర్మాణానికి శ్రీ సంజీవయ్య ఎన్నిక పునాదిరాయి.

కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ సంజీవయ్య అన్ని రాష్ట్రాలవారితోను అరమరికలు లేకుండా వ్యవహరించి అభిమానంగా మసలుకొన్నారు.

1967లో కేంద్ర కార్మికమంత్రిగాను, 1966లో కేంద్ర పారిశ్రామిక మంత్రిగాను తిరిగి 1970లో కేంద్ర కార్మిక మంత్రిగాను పదవీబాధ్యతలను స్వీకరించారు.

కేంద్ర కార్మికమంత్రిగా శ్రీ సంజీవయ్య వివిధ పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకు బోనసు చెల్లింపు విధిగా జరగాలని నిర్ణయించారు. బోనసు సేకరించి శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేసి "బోనసు సంజీవయ్య"గా చెలామణి అయారు.

1971 మే నెలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధిష్ఠానమువలించి శ్రీ సంజీవయ్య మంత్రి పదవిని పరిత్యజించి, కాంగ్రెసు అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించారు.

ఈ విధంగా పదవులు వాటంతట అవే శ్రీసంజీవయ్యను వరించి వచ్చాయి. అన్ని పదవులు నిర్వహించినా, ఏ పదవిపైన మమకారము గురికాని విధంగా జీవించడం విశిష్టం. స్వభావతః శ్రీ సంజీవయ్యలో ఉండటం ఆయన ప్రత్యేకత.

దేశ ప్రజలకు కర్మాదాత్మక పద్ధతిలో సేవ చేస్తూ, భావితరాల వారికి ఒక ఆదర్శమూర్తిగా జీవించి శ్రీ సంజీవయ్య 1971 మే 7 వ తేదీరాత్రి గం. 10.30 సమయంలో న్యూఢిల్లీలో ఆకస్మాత్తుగా కన్నుమూశారు. ఆయన భౌతిక కాయానికి నికేంద్రాబాదులో అంత్యక్రియలు జరిగినప్పుడు అందు పాల్గొన్న లక్షలాది ప్రజలు సంజీవయ్య ప్రముఖ నాయకుడిన్న వాస్తవానికి తార్కాణం.

స్వర్గీయ సంజీవయ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఈ తరుణంలో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షి హోదాలో ఆయన యువతరానికి ఇచ్చిన సందేశాన్ని ఒక్కమాటు గుర్తు చేసుకొందాము.

"యువకులు అసంఖ్యాకంగా దేశ భవిష్యత్తుకు అంకితం కావాలి. అట్టి అంకితములకై నిర్మలము, అత్యాచారశుద్ధము అవసరము. జీవితంలో ఎదురయ్యే దురాశ, స్వార్థపరత్వము, కుటిలత, కుల తత్వము, మత దురభిమానమువంటి కాలుష్యాల నుంచి యువకులు విముక్తులు కావాలి.

# స్త్రీలకు ఉపాధి కల్పనకు 500 పరిశ్రమ కేంద్రాలు

## అయిదవపణాళికాకాలంలో ఏర్పాటుకుయోచన

న్యూఢిల్లీ, మే 6— ఈ వారంలో ఇక్కడ రెండురోజులపాటు జరిగే రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘాల అధ్యక్షుల సమావేశంలో అయిదవ ప్రణాళికా కాలంలో సుమారు 5 వేలమంది అవసరమైన స్త్రీలకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో 500 ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడానికిగల అవకాశాలను పరిశీలిస్తాడు.

ఈసమావేశాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమసంఘం ఏర్పాటుచేసింది. మంగళవారంనాడు సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

ఇంతకుముందే ఏర్పాటుచేసిన కేంద్రాల పని విధానాన్నికూడా ఈ సమావేశంలో సమీక్షిస్తారు. అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయడానికిగల అవకాశాలనుకూడా సమీక్షిస్తారు.

అందువల్ల 1958 లో ప్రారంభించిన పథకంక్రింద ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ సమస్యలు ఎదుర్కొనకుండా చూడడానికి వీలుకలుగుతుంది.

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు సహకార సంస్థలకు చిన్న ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కేంద్ర సంఘం ఆర్థిక సహాయం చేస్తుంది.

# టీచర్లకు ఇంటిఅద్దె ఇవ్వడంలో వివక్షత

## శ్రీ సరీన్‌కు ఎం. ఎల్. సి. శ్రీ గిరిధరరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— "రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఇంటి అద్దె ఇవ్వడంలో వివక్షత చూపబడుతున్నది. స్థానిక సంస్థలలో పని చేసే ఉపాధ్యాయులకు, ప్రభుత్వోద్యోగులకు మూలవేతనంతోపాటు 60 శాతంతరవుభత్యంమీద పెంచకుండా ఇంటి అద్దె అలవెన్సు ఇస్తున్నారు. కాని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మూలవేతనం మీద మాత్రమే ఇంటిఅద్దెఅలవెన్సు ఇస్తున్నారు. వీరికికూడా ఇతర ఉపాధ్యాయులతో సమానంగా ఇంటిఅద్దె అలవెన్సు ఇప్పించాలని" శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. గిరిధరరావు గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌కు నిన్న సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

"1969 లో రెండు వేల మంది ఉపాధ్యాయులు తెలంగాణానుంచి ఆంధ్రకు పంపబడ్డారు. వారిని మామర్ న్యూమరీ పోస్టులలో జిల్లా పరిషత్తు, సమితి స్కూళ్ళలో నియమించారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడే ప్రతి జోన్‌లోను కొత్తవారిని నియమించక ఇదివరలో తెలంగాణానుంచి పంపబడిన వారిని జోన్‌లను భర్తీ చేస్తున్నారు.

"దీనివలన స్థానికులకు, సర్వీసులోవున్నవారికి ప్రమోషన్‌పచ్చే అవకాశం లేకుండా పోతున్నది. కనుక కొత్త పోస్టులను భర్తీ చేస్తున్నప్పుడు 1:1 నిష్పత్తిలో మామర్ న్యూమరీ టీచర్లను కొత్తవారిని నియమించుట జరగాలి" అని కూడా శ్రీ గిరిధరరావు విజ్ఞప్తి చేశారు.

# భీర్మసింగ్‌లో సహకారచక్కెరమిల్లు

## శ్రీ వి. కె. రావుకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 6— విశాఖపట్నం జిల్లాలో భీర్మసింగ్ వద్ద రెండుస్థల కొట్ల రూపాయల ఖర్చుతో సహకార చక్కెర కర్మాగారాన్ని వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, మాజీ శాసనసభ్యుడు శ్రీ కె. అప్పలనాయుడు నేడు శ్రీ వి. కె. రావుకు విజ్ఞప్తి పత్రం సమర్పించాడు.

ఈ ఫ్యాక్టరీవల్ల కరవుపరిస్థితిలో వేలాది మందికి ఉపాధిలభిస్తుందని ఆయనఅన్నారు.

ప్రజల వాటాకింద 62 లక్షలు వసూలు అయివుంటాయి. నిర్మాణంలో ఇంకా ఆలస్యం జరిగితే, కర్మాగారం నిర్మాణం ఖర్చు పెరిగిపోతుందని ఆయన అన్నారు.

## హైదరాబాద్ మునిసిపల్ అధికారికి జైలు శిక్ష

హైదరాబాద్, మే 6 — హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్‌శాఖ మాజీ ప్లాన్ ఆఫీసర్‌కు హైకోర్టు ఇటీవల ఒక సంవత్సరం జైలుశిక్ష, 250 రూపాయలు జరిమానా విధించింది.

లంచం పుచ్చుకొన్నాడని ఆరోపణతో అధికారులు ఇతనిపై కేసు పెట్టారు.

# 8 న విజయవాడలో త్యాగరాజస్వామి వారికోత్సవాలు

హైదరాబాద్, మే 6— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక సమాఖ్య త్యాగరాజ జయంత్యుత్సవ సంబరంతో కలసి రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ విజయవాడలో వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి 206 వ వార్షికోత్సవాలు ఈ నెల ఎనిమిదవ తేదీన జరపడానికి నిశ్చయించాడు.

దేశంలోని ప్రముఖ జంత్రగాత్ర వాగ్గేయకారులు సుమారు 90 మంది ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

ఉదయం ఏడు గంటలకు కళాకారులను విజయవాడ వీధులలో ఊరేగిస్తారు. తొమ్మిది గంటలకు పంచరత్న కీర్తనలు, సామూహిక గానం చేస్తారు.

ఆదేరోజు సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవాలు స్థానిక రోటరీక్లబ్‌లో ప్రారంభమవుతాయి. ఉదయం, సాయంత్రం సంగీత కచేరీతో వచ్చిన విద్వాంసుల కచేరి పూర్తి అయ్యేవరకు ఉత్సవాలు జరుగుతాయి.

# అదనంగా 202 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

## 1973-74 సంవత్సరంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పం

న్యూఢిల్లీ, మే 6— అభివృద్ధి కేంద్రాలలో గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 202 అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

అధికార లెక్కలనుబట్టి ప్రస్తుతం సుమారు 30 వేల ఉప కేంద్రాలతో 5195 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. ఇవిగాక అదనపు దేశీయ వైద్య విధానాలు గల గ్రామీణ వైద్యశాలలు వున్నాయి.

అయినప్పటికీ డాక్టర్ల కొరతవల్ల అన్ని ప్రాథమిక కేంద్రాలను సమర్థంగా నడుపడానికి కష్టంగా వుంది. ప్రస్తుతం వున్న ఆరోగ్య కేంద్రాలకు 10 390 మంది డాక్టరు కావలసి వుండగా ఇంతవరకు ప్రభుత్వం 8 094 మంది డాక్టర్ల సర్వీసులను మాత్రం సంపాయించగలిగింది.

# ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్‌కు జైలుశిక్ష

## విజయనగరంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మే 6— స్థానిక ట్యుటోరియల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు, మరి ఇద్దరికి దొంగతనం కేసులో అడిషనల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి గత రెండవ తేదీన ఒక్కొక్క సంవత్సరం జైలుశిక్ష, 500 రూపాయలు జరిమానా విధించారు.

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. మీర్ అహమ్మద్ కేసు దర్యాప్తుచేసి, నేరస్తుల వద్ద నాలుగు చేతి గడియారాలు, కొంత నగదు, పత్రాలలో సహా అపహరించిన ఆస్తిని స్వాధీనంచేసుకొన్నాడు.

## నంద్యాలలో విద్యార్థులచే కాలేజీల బహిష్కరణ

నంద్యాల, మే 6 — మొన్న ఇక్కడ బంద్ జరిగింది. కాని అద్దు కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు.

# గృహాలకై పేదవర్గాలు తీసికున్న ఋణాలు

## చెల్లించేగడువు 20 ఏళ్ళవరకు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 6— అత్యంతగా బలహీనవర్గాలకు కేటాయించిన ఇళ్ళకు వాడు చెల్లించవలసిన ఋణాలను 12 నుంచి 20 ఏళ్ళకు, తక్కువ ఆదాయం వర్గాల వారికి 15 సంవత్సరాలు పొడిగించాలని కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖకు చెందిన గృహ, గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్ణయించింది.

ఈ విషయాన్ని సంస్థ అధ్యక్షుడు శ్రీవి. వి. ఎబీఖ్ నే డిక్కడ పత్రికలవారికి తెలిపాడు.

ఈ నిబంధన సడలింపువల్ల దేశంలో గృహనిర్మాణం మరింతగా పెరుగుతుందని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పాడు.

గృహ, గ్రామీణాభివృద్ధి సంస్థను 1970 లో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిందని, దేశమంతటా గృహ, గ్రామీణాభివృద్ధి చర్యలు చేపట్టడం, ఆర్థిక సహాయం చేయడమే సంస్థ లక్ష్యమని శ్రీ ఎబీఖ్ అన్నాడు.

కొత్త టౌన్‌షిప్‌లను, గృహనిర్మాణ సామగ్రి తయారుచేసే పరిశ్రమలను పూర్తిగానో, పాక్షికంగానో చేపట్టడమో, ఆర్థిక సహాయం చేయడమో జరుగుతుందని చెప్పాడు.

సంస్థ ఆర్థిక సహాయం చేయడంలో పాటు రాష్ట్రాలకు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో సూచన లిస్తుందని అన్నాడు. అవసరమైతే క్షేత్ర కార్యక్రమాలు నడుగ చేపడుతుందని కూడా చెప్పాడు.

1972-73 సంవత్సరంలో సంస్థకు 33 లక్షలు లాభం వచ్చినట్టు శ్రీ ఎబీఖ్ తెలిపాడు.

ఇటీవల సంస్థ 72 కోట్ల రూపాయలను 38 నగరాలలో 23వేల ప్లాట్లు, 34 వేల ఇళ్ళ అభివృద్ధికి ఋణంగా ఇచ్చినట్టు చెప్పాడు.

వచ్చే ప్రణాళికలో 325 కోట్ల పెట్టుబడితో కనీసం 3,25,000 ఇళ్ళ నిర్మాణానికి పథకం రూపొందించినట్టు ఆయన వెల్లడించాడు.

బలహీనవర్గాలలో గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించడం సంస్థ విధాన మన్నాడు.

గృహనిర్మాణ పరిశ్రమలోని వివిధరంగాలలో పరిశోధనకు కృషి జరుగుతున్నదని శ్రీ ఎబీఖ్ పేర్కొన్నాడు.

# 11 సంవత్సరాలకు చేరిన పోస్టు కార్డు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, మే 6— పోస్టాఫీసు నుంచి కేవలం మూడు పర్లాంగుల దూరంలోవున్న ఇంటికి మూడు కార్డులు చేరడానికి పదకొండు సంవత్సరాల కాలం పట్టిన ఉదంతం ఒకటి ఇక్కడ తెలియవచ్చింది.

కర్నూలునుంచి శ్రీ వి. మాణిక్యారావు మూడు పోస్టు కార్డులను 21.8.62, 7.11.62, 11.11.62 తేదీలలో పోస్టులోవేశారు.ఆ కార్డులు నంద్యాలకు పదునాలు అందాయి. మరునాటి తేదీ ముద్రలు కూడా ఆ కార్డులమీద వున్నాయి.

కాని, ఆ మూడు కార్డులు చిరవామాదానికి 11 సంవత్సరాల తరువాత చేరాయి. ఆ కార్డులమీద నంద్యాల పోస్టాఫీసు ముద్ర ఎప్రిల్ 30 వ తేదీది వుంది. పోస్టాఫీసు నుంచి ఆ చిరునామాదానికి ఇంటికి మధ్య కేవలం మూడు పర్లాంగుల దూరం మాత్రమే వుంది. ఆ చిరునామాదారు ఆ కార్డులను "ఆంధ్రజ్యోతి" విలేకరికి చూపించారు.

# జంటనగరాలకు మే నెలకు 5,800 టన్నుల బియ్యం

హైదరాబాద్, మే 6 — జంటనగరాలలో మే నెల వినియోగానికి 5,800 టన్నుల బియ్యాన్ని విడుదలచేయవలసిందిగా ప్రభుత్వం భారత ఆహార సంస్థను కోరింది.

జంటనగరాలకు నెలకు తొమ్మిదివేల టన్నుల బియ్యం అవసరం అవుతుంది.

రాష్ట్రంలోని మిగులు జిల్లాలనుంచి నగరానికి ఆరు వేల టన్నుల ధాన్యం రవాణాకు వర్తకులకు ప్రభుత్వం లైసెన్సులుమంజూరు చేసింది.

దీనివల్ల జంటనగరాలలో బియ్యం కొరత పుండకుండనే ఆటంకాన్ని ప్రభుత్వం వ్యక్తం చేసింది.

# రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

## ప్రధానికి శ్రీ పి. సూర్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 6 — బాగా సంవత్సరాలుగా నిర్మాణం చేపట్టకుండా ఆగిపోయిన రామపాదసాగర్‌ను వెంటనే నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సలహా మండలి సభ్యుడు శ్రీ పి. సూర్యనారాయణ ప్రధానికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో కోరాడు.

ఈ పథకాన్ని ఆయన పునరావృతం చేస్తూ, దీని అమలుకు సంబంధించి 97 లక్షల వ్యయంతో దర్యాప్తు చర్యలుకూడా కొనసాగాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసే పక్షంలో పిలాయబ్బుం ఉప్పు ఫ్యాక్టరీకి, అయిదు కొన్తా జిల్లాలకు వ్యవసాయానికి నీరు లభిస్తుందని ఆయనచెప్పాడు.

ప్రధానికి అందజేసిన విజ్ఞప్తి పత్రం ప్రతిని శ్రీ సూర్యనారాయణమూర్తి గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌కు కూడా సమర్పించారు. కేంద్రప్రభుత్వానికి ఈ విషయంలో సిఫారసు చేయవలసిందిగా అయన శ్రీ సరీన్‌ను కోరారు.

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన వుండగానే ఈప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

# బ్యాండేజి ఉత్పత్తి పరిశ్రమ

## బంజారాహిల్స్‌వద్ద ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— పరిశ్రమలశాఖలోని ఉపాధికల్పన పథకాలకింద బ్యాండేజి, గాజుపట్టీ ఉత్పత్తిచేసే పరిశ్రమను బంజారాహిల్స్ వద్ద ఇటీవల ప్రజా ఆరోగ్యశాఖ రెక్టరీ డాక్టర్ కె రమేష్‌పాయ్ ప్రారంభోత్సవం చేశారు. సమాజంలోని బలహీనవర్గాలకోసం ఇది ఏర్పాటుచేశారు.

ఇటువంటి కేంద్రాలలో ఇది ఆరవది. ఇందులో 40 మంది కార్మికులు పనిచేస్తారు. రోజుకు రెండునుంచి మూడురూపాయల వరకు ఆదాయం వస్తుంది.

# రాశిఫలం

## 7.5 1973 సోమవారం

శ్రీ ప్రమాదీచ వైశాఖ శుద్ధ పంచమి సోమవారం. పునర్వసు నక్షత్రం. అన్ని జీవరాశులకు పట్టికివచ్చే మంచి రోజు.

మేషం: ధైర్యంతో విజయం పొందుతారు. ఈ రోజు డబ్బు మొదలైనవాటికి లోటువుండదు. సహాయం చేయడానికి మనుష్య బలం వుంటుంది. కుటుంబ వారులు వీడుతారు.

వృషభం: సుఖమైనరోజు. ఇంధువులతో వచ్చిన తగాదాలు తీర్మానమవుతాయి. కుటుంబ సభ్యుల మధ్య లోలోపల పరివర్తనలు పుట్టునే వుంటాయి. ఉద్యోగంలో గౌరవం పొందుతారు.

మిథునం: పరోపకారయోగమున్న రోజు. డబ్బులేకపోయినా సౌఖ్యాలు అనుభవిస్తారు. కుటుంబంలోని అనారోగ్యం మొదలైన చిక్కులు తగ్గుతాయి. హోదా, బుద్ధిబలంకల వ్యక్తులు అండగా వుంటారు.

కర్కాటకం: సహనరిగా ఎవరు పాపించుకోడానికి సాధ్యంకాదు. అయినా, వంకర దారులలో ప్రయత్నాలు నెరవేర్చుకొని లాభం పొందుతారు. అల్లరి మనుష్యులు న్యాయిస్తు చేస్తూ వుంటారు.

సింహం: పోగొట్టుకున్న డబ్బును, పదవిని తిరిగి సాధించుకుంటారు. సౌమ్యుల సలహాలవల్ల మీరు లాభం పొందలేరు. బ్రాగువులవంటి మేధావుల అయాచితంగా సాయం చేస్తారు.

కన్య: 

# కొత్త పార్టీ ఏర్పాటు కూడదని ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేటర్ల నిర్ణయం

## ప్రజాభిప్రాయానికి అనుగుణమైన నిర్ణయాలు

### హైదరాబాద్ సమావేశంలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సూచన

హైదరాబాద్, మే 6— ఇప్పుడు జరిగే నిర్ణయాల లోగడ చేసిన నిర్ణయాలకు ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా వుండాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆంధ్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్‌వాదుల సర్వసభ్య సమావేశంలో చెప్పాడు. కార్యాచరణ సమితిలో ఐక్యతనే కాపాడడంతో పాటు ఐక్య పోరాటానికు ముఖ్యం కావాలని ఆయన చెప్పినట్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు విలేకరులకు తెలిపాడు.

మునుస్వామి కమిటీ నూతనలను సర్వసభ్య సమావేశం ఖరారుచే సూచనలు కన బడుతున్నాయి.

ప్రత్యేకాంధ్రోద్యమం సందర్భంగా అరెస్టుచేయబడిన డిటెన్యూలను అందరిని ప్రభుత్వం విడుదల చేయనందుకు సమావేశంలో విచారం వెల్లడించాడు. డిటెన్యూలందరిని విడుదల చేయాలని, వారిపై కేసులను ఉపసంహరించుకొనాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

సభలు జరపడంలో కమ్యూనిస్టులకు, ఇతర వామపక్షవాదులకు ప్రభుత్వం ఇస్తున్న మన్నన అండిస్తూ మరొక తీర్మానంచేశారు. ప్రస్తుత శాంతియుత వాతావరణాన్ని కలుషితం చేస్తున్నందున ఈ వివాదాన్ని విడనాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో దుర్భిక్షం, ఆహార పరిస్థితి, విద్యుత్ కొరత గురించి కూడా చర్చించారు. భూమిస్తే రెమిషన్ ఇవ్వాలని దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు విడుదలచేయాలని చౌకదుకాణాలు ఇంకా ఎక్కువగా తెరవాలని, ఆహార పదార్థాల సంపేటీ సర్వేక్షణకు స్థానిక సంఘాలు నియమించాలని, వ్యవసాయ కార్యక్రమాలకు సిద్ధపడ్డ కి సవలు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఈ ఏడాది 20 కోట్లు ఇవ్వాలని, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల అమలుకు నిధులు కేటాయించాలని కోరారు.

పరిశ్రమల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను నిర్లక్ష్యం చేసినందుకు సమావేశంలో విచారం వెలిబుచ్చారు.

## ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రస్తుతపు కార్యాచరణ సమితి మాత్రం కొనసాగాలని అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 5—

ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ లెజిస్లేటర్లు ప్రత్యేక పార్టీ ఏర్పాటు కూడదని ఈ రోజు నిర్ణయించుకున్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇందుకు సంబంధించి లాంఛనంగా ఒక తీర్మానం రేపు ఉదయం మరల జరిగే సర్వసభ్య సమావేశంలో ఆమోదిస్తారు.

ఈ రోజు సమావేశానికి 63 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు హాజరైనారని కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నాయుడు పత్రికలవారికి తెలిపాడు.

ఈ సమావేశానికి 17 మంది ఎం. ఎల్. సి. లు, ఇండిపెండెంట్స్‌తోసహా నొమ్మిది మంది పార్లమెంటు సభ్యులు హాజరైనారు. మరి 13 మంది ఎం. ఎల్. ఎ. లు రెలిగ్రామ్సు పంపారు.

సర్వసభ్య సమావేశం సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమైంది. సమావేశం అనంతరం శ్రీ కృష్ణమూర్తి నాయుడు పత్రికలవారితో మాట్లాడుతూ, మునుస్వామి నివేదిక కూడా కొత్త పార్టీ ఏర్పాటు అవసరం లేదని అభిప్రాయపడుతూ, ఇప్పుడు వున్న ప్రకారమే ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేసేందుకు కొనసాగాలని అభిప్రాయపడినట్టు చెప్పారు.

నేడు ఈ వివేదికపై సర్వసభ్య సమావేశం చర్చించింది. ఈ రోజు సమావేశంలో సుమారు 20 మంది సభ్యులు మాట్లాడారు. వీరు కూడా ప్రత్యేక పార్టీ ఏర్పాటుకు వైముఖ్యం ప్రకటించారని ఆయన తెలిపారు. మాట్లాడినవారిలో శ్రీయుతులు ఎం. టి. రాజు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ కూడా వున్నారు.

ప్రత్యేక వాదులు తొందరపడి ఎట్టి నిర్ణయం తీసుకోకూడదని హెచ్చరించినట్టు శ్రీ సూర్యనారాయణ తెలిపాడు.

కాంగ్రెసు వాదులు తమక ప్రత్యేక పార్టీని ఏర్పాటుచేస్తే ఆంధ్రలో అరాజకం ఏర్పడుతుందని శ్రీ సూర్యనారాయణ హెచ్చరించాడు.

కాంగ్రెస్‌లోనే వుండి ప్రత్యేకరాష్ట్రం కోసం కృషిచేయాలని ఆయన చెప్పాడు.

విజయవాడలో ఏర్పడిన కార్యాచరణ సమితి అదే పేరుతో వ్యవహరించాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపాడు.

ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెస్‌వాదుల సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో జరగడం ఇది ప్రథమం.

## "ప్రధాన న్యాయమూర్తి నియామకం వెనుక ఎట్టి రాజకీయాలు లేవు"

### బెంగుళూరుసభలో కేంద్ర మంత్రి శ్రీ కుమారమంగళం వివరణ

బెంగుళూరు, మే 5— ముగ్గురు న్యాయమూర్తులను తొలిపుచ్చి శ్రీ రాయని ప్రధాన న్యాయమూర్తిగా నియమించడంలో ప్రభుత్వం ఉద్దేశాన్ని తమ తమ ప్రాంతాలలో ప్రజలకు వివరించాలని కాంగ్రెసు కార్యకర్తలకు కేంద్ర ఉక్కుగనుల శాఖ మంత్రి శ్రీ కుమారమంగళం విజ్ఞప్తి చేశాడు.

ఎ.ఐ.సి.సి దక్షిణ మండలం మహాసభలో ఆయన ప్రసంగిస్తూ ప్రధాన న్యాయమూర్తి నియామకం వెనుక ఎట్టి రాజకీయాలు లేవని ఆయన చెప్పాడు.

ప్రజల క్షేమం దృష్ట్యాను, ప్రజాస్వామ్య వ్యవస్థా క్షేమం దృష్ట్యాను ఈ నియామకం జరిగిందని శ్రీ కుమారమంగళం చెప్పాడు.

"ప్రజాస్వామ్యం అంటే రాజకీయాలతో సంబంధంలేని వ్యక్తిని న్యాయమూర్తిగా నియమించడం కాదు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించేది పార్లమెంటు మాత్రమే నని, అభిప్రాయపడేవారిని న్యాయమూర్తులుగా నియమించడం సముచితమని భావించాము" అని శ్రీ కుమారమంగళం పేర్కొన్నాడు.

కడచిన ఆరు సంవత్సరాలుగా పార్లమెంటుకు, న్యాయవ్యవస్థకు మధ్యగల విరోధానికి స్వస్తి చెప్పడానికి శ్రీరాయని ప్రధాన న్యాయమూర్తిగా నియమించినట్టు ఆయన వివరించాడు.

పార్లమెంటు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలేదన్న అభిప్రాయాన్ని శ్రీహెగ్డే వెలిబుచ్చారని, అలాంటి అభిప్రాయంవున్న వ్యక్తిని ఎలా నియమించగలమని ఆయన ప్రశ్నించాడు.

అమెరికా, ఆస్ట్రేలియా, కెనడాలలో న్యాయమూర్తులను పీపుల్స్ ప్రాతినిధ్యకపై నియమించారని శ్రీ కుమార మంగళం తెలియజేశాడు.

## ఆహార పదార్థాల టోకు వ్యాపారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 5— ఆహారపదార్థాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించే సంఘాలు, వ్యక్తులు తీవ్రంగా తప్పుపడుతున్నారని హెచ్చరిస్తూ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన విడుదల చేసింది.

ఆహారపదార్థాలను ప్రజలకు నిరంతరం సరఫరా చేసేందుకు, వాటి స్వాధీనానికి దొంగ వ్యాపారులు, అధిక లాభార్జన పరులైన వర్తకుల నుంచి ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుంటామని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు పంపారు.

## 158 నిర్ణీత కేంద్రాలలో స్టేట్ బ్యాంకు బ్రాంచీలు

### సన్నకారు రైతుల ప్రయోజనార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కేంద్ర సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5— సన్నకారు రైతులకు వివరణ సౌకర్యాలు కల్పించే నిమిత్తం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గ్రూపు దేశవ్యాప్తంగా 158 నిర్ణీత కేంద్రాలలో ప్రత్యేక వ్యవసాయ వివరణ బ్రాంచీలను ప్రారంభించాలని నిర్ణయించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

సన్నకారు రైతుల అభివృద్ధి పథకాలు, సద్య తరగతి రైతాంగం, వ్యవసాయ కార్మికుల ఏజెన్సీలు వంటి ప్రత్యేక పథకాలు కల ప్రాంతాలలో ప్రధానంగా ఈ బ్రాంచీలు ఏర్పాటు అవుతాయి.

దూరపు గ్రామాలలో నివసించే సన్నకారు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇప్పుడు — గ్రామాలకు సమీపంలో ఒక బ్యాంకుగాని, బ్రాంచిగాని లేకపోవడం.

ఈ చిక్కును తొలగించడానికి ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలలో మరిన్ని బ్రాంచీలు నెలకొల్పవలసిందిగా బ్యాంకులను ఆదేశించింది.

పలితంగా గ్రామీణ ప్రాంతాలలో కమర్షియల్ బ్యాంకుల సంఖ్య 1969 జూలైలో 1861 వుండగా అది 1972 జూన్ నాటికి 4,860 కి పెరిగింది.

## పాయుధ సమూహంచే హరిజనకాలనీ దగ్ధం

మోతిహారి, మే 5— ఇక్కడికి 18 కిలోమీటర్ల దూరంలోవున్న పశ్చిమ చంపారన్ గ్రామానికి చెందిన ఒక హరిజన కాలనీపై పొరుగువారైన పందమంది దాడిచేసి కాలనీకి నిప్పుపెట్టారు.

ఈ దాడిలో ఇద్దరు స్త్రీలతోసహా ఎడుగురు వ్యక్తులు గాయపడ్డారు.

మొత్తం 46 మందిని అరెస్టు చేశారు.

## గిడోమొంజినోచే ఎవరెస్టు శిఖరం అధిరోహణ

### ఇటలీ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటన

రోమ్, మే 5— ఇటలీ పర్వతారోహకుడు గిడోమొంజినో ప్రపంచంలోని అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్టును నేడు అధిరోహించగలిగినట్టు రక్షణ మంత్రిత్వశాఖ ఇక్కడ ప్రకటించింది.

పర్వతారోహక బృందం ఇక్కడి రక్షణ మంత్రిత్వ శాఖకు ఒక రేడియో సందేశం పంపుతూ మొంజినో నేటి మధ్యాహ్నం తుదిదాక శిఖరాన్ని చేరుకున్నట్టు వెల్లడించింది.

## అన్ని రాష్ట్రాలలో ప్లానింగ్ బోర్డులు

### ఈ సంవత్సరాంతానికి ఏర్పాటు చేస్తారట

బెంగుళూరు, మే 5— ఈ సంవత్సరం అక్టోబరులోగా అన్ని రాష్ట్రాలలో ప్లానింగ్ బోర్డులను నెలకొల్పడం జరుగుతుందని కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడ వెల్లడించాడు.

సి.ఐ.ఎస్.సి. దక్షిణ మండలం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ధారియా, ప్రారంభంలో ప్రణాళికా యంత్రాంగం అర్థరూ మూడింట రెండు వంతులు కేంద్రం భరిస్తుందని తెలియజేశాడు.

ప్రణాళికా ప్రయోజనాలను అందరికీ అందించేందుకు జిల్లా, తాలూకా, గ్రామాల స్థాయిలో బహుముఖ ప్రణాళికల అవసరమని శ్రీ ధారియా చెప్పాడు.



మాజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో ఆయన సమాధిపై ఉప రాష్ట్రపతి శ్రీ బి. ఎస్. పాఠక్ పుష్పగుచ్ఛాన్ని వుంచినప్పటి ఫొటో

## 'సమస్యల పరిష్కారానికి ప్రజలలో విప్లవ చైతన్యం'

### అవసరమని, నినాదాలవల్ల లాభంలేదని శ్రీ మధులిమాయే ఉద్బోధ

పాట్నా, మే 5— దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తోడ్పడేందుకు ప్రజలు విప్లవ చైతన్యం ప్రోదిచేసుకోవాలని పార్లమెంటు సభ్యుడు, సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే నేడు కోరారు.

ప్రజలు ముందుకు రాకుండా, కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడంద్వారా సమస్యలు పరిష్కరించబడవని పాట్నా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఏర్పాటుచేసిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ లిమాయే పేర్కొన్నాడు.

నినాదాల ద్వారా నిరుద్యోగ సమస్యనివారించబడదని పేర్కొంటూ, ప్రభుత్వం తన విధానాలను మార్చుకోడంలో విఫలమైతే, ప్రజలు దానిని బలవంతంగా వంచుతారని ఆయన హెచ్చరించాడు.

విశ్వవిద్యాలయాల పరిపాలనలో పాతుకుపోయిన అవినీతి విద్యార్థుల నవిశ్వాసాన్ని అందకారం చేసిందని శ్రీ లిమాయే తెలిపాడు.

డిగ్రీలు విలువలేకుండా పోయాయి. ఉద్యోగం సంపాదించుకోవాలంటే సిఫారసులు, లంచాలే పనిచేస్తున్నాయని ఆయన విమర్శించాడు.

## ఢాకాలో రజాకార్లపై విచారణ

ఢాకా, మే 5— యుద్ధ నేరాలకు విచారణ జరపడానికి మరి ఎందరిని రజాకార్లను ఢాకా తీసుకొని వచ్చారు. వీరిని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం అప్పగించింది.

## ముల్కీ నిబంధనలు రద్దుచేస్తే....

### కేంద్రానికి తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, మే 6— ముల్కీ నిబంధనలు రద్దుచేస్తే, తెలంగాణా ప్రజలు మరొక సారి తిరుగుబాటారని తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి నేడు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, అటువంటి ప్రయత్నాలు ఏర్పడినచేసే తెలంగాణాలో ఆంధ్ర వ్యతిరేక ఉద్యమాలు తుందని, అందుకు కేంద్రానిదే పూర్తి బాధ్యత అవుతుందని ఆయన అన్నాడు.

ప్రత్యేక రాష్ట్రాలు కావాలని ఆంధ్ర, తెలంగాణా రెండు ప్రాంతాలలోని ప్రజలు గట్టిగా కోరుతున్నారని, వరతులు లేని సమైక్య రాష్ట్రంగా ప్రకటించడం గాని, హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛా మండలంగా చేయడంగాని, ప్రజల కోర్కెపై—రాష్ట్ర విభజన—ఎలాంటి ప్రభావం కలుగజేయవని ఆయన చెప్పాడు.

శాంతియుత విప్లవకు ప్రత్యామ్నాయంగా ఏమాలోచించినా, అది రెండు ప్రాంతాలలోను తీవ్ర పరిస్థితులకు దారి తీస్తుందని ఆయన అన్నాడు.

ప్రజల కోర్కె ప్రకారం ఈ సమస్యను పరిష్కరించకుండా, ధనం, పిర్యందం మొదలైన వాటి ద్వారా ప్రజలగొంతు నొక్కటానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని శ్రీ రెడ్డి ఆరోపించాడు.

## జూడిషియరీ-పార్లమెంటు మధ్య ఆరేండ్ల ఘర్షణ

### సీనియారిటీని అధిగమించి చీఫ్ జస్టిస్ నియామకంతో ముగిసినట్టు మంత్రిప్రకటన

బెంగుళూరు, మే 6— కడచిన ఆరేండ్లుగా న్యాయ వ్యవస్థకు, పార్లమెంటుకు మధ్య సాగుతున్న సంఘర్షణ మళ్ళీ మళ్ళీ తలెత్తకుండా పరిష్కారం చేసేందుకు ముగింపు జడ్జీల సీనియారిటీని అధిగమించి, ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించడం జరిగినదని కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కుమారమంగళం నేడిక్కడ చెప్పాడు.

ప్రజల ప్రయోజనాల దృష్ట్యాను, దేశంలో నేడు వున్న ప్రజాస్వామిక వ్యవస్థకు అనుగుణంగాను ఈ పని జరిగినదని అన్నాడు.

దక్షిణ మండలం కాంగ్రెస్ సమావేశం రెండవరోజు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ కుమారమంగళం పై విధంగా చెప్పాడు.

ప్రజాస్వామ్యం అంటే రాజకీయాలతో సమిత్తం లేని జడ్జీలను నియమించడం అని అర్థం కాదని ఆయన అన్నాడు. "జడ్జీలకు కూడా రాజకీయాభిప్రాయాలు వుంటాయి. పార్లమెంటు ప్రజల విజ్ఞప్తిని వాంఛలను ప్రతిబింబించుతుందన్నవిశ్వాసంతో జడ్జీలను మనం నియమించగోడుకుంటున్నాం" అని అన్నారు.

రాజ్యాంగానికి విరుద్ధమైన దానిని పీఠ కొట్టివేయకలిగి వుండాలని అన్నాడు.

పార్లమెంటు ప్రజల వాంఛలను ప్రతిబింబించలేదన్న ఉద్దేశం లేని వ్యక్తి జడ్జీ శ్రీ హెగ్డే ఒకరని, పాలక పక్షానికి మూడింట రెండు వంతుల మెజారిటీ వున్నప్పటికి ఆయన అలా విశ్వసిస్తున్నారని శ్రీ కుమార మంగళం విమర్శించాడు.

ఇట్టి అభిప్రాయం కల వ్యక్తి ప్రస్తుత వ్యవస్థలో పని చేయజాలరు అన్నాడు.

## హాస్టల్స్‌పై ప్రభుత్వ నిర్ణయం పట్ల శ్రీ కృష్ణారెడ్డి హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మే 6— హరిజన హాస్టళ్ళ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం పట్ల ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి నిన్న హర్షం ప్రకటించాడు.

## శ్రీ సంజీవయ్యకు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ నివాళులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న వయసులోనే ఆకస్మికంగా మరణించివుండకపోతే ఆంధ్రప్రదేశ్ లోని వ్యక్తుకు రూపురేఖలు దిద్దడంలో ఎక్కువ పాత్ర వహించివుండేవారని పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ నివాళులర్పించారు.

శ్రీ సంజీవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన ఒక సందేశమిస్తూ స్వర్గీయ సంజీవయ్య చిరంతన స్మృతికి పెక్కుమంది మిత్రులతోపాటు తాను కూడా చిత్తశుద్ధితో నివాళులర్పించుతున్నట్టు పేర్కొన్నారు.

స్వర్గీయ సంజీవయ్యతో తొలి సమావేశం జరిగినప్పటి నుంచి ఆయన ప్రేమ, వాత్సల్యాలను చూరగొన్న కొలదిమంది అదృష్టవంతులలో తానొకడనని శ్రీ ప్రసాద్ తమ సందేశంలో వివరించారు.

ఆయన తమ సందేశంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"పంచవర్షం క్రితం మన మధ్యనుంచి శ్రీ సంజీవయ్యను మృత్యువు తరలించివేసింది. అయినా మన మధ్య ఆయన ఇంకా వున్నట్లే మనం భావిస్తున్నాము. చిరునగవుతో ఆయన మనందరిని ఆదరిస్తున్నట్టుగా మన కళ్ళకు కట్టుతున్నారు. చలరేఖలు విరుస్తూ చిరునవ్వులతో కనపడుతారు.

"సహజ స్నేహపైన ఆయన మర్యాద, పెద్దమనిషి తరహా, సంస్కారం మనలను ఆకర్షిస్తుంది.

"సదాగా వుంటూ చాలా గంభీరంగా మారడంలో ఆయన చూపించే నైపుణ్యం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆయన సహృదయంతో ఇచ్చిన సలహాలు మనలను ఆకర్షించాయి.

నిజానికి ఆయన వ్యక్తిత్వం ఎంత ఆకర్షణీయం. సమున్నతం చైతన్యవంతమైనదంటే మరించిన తరువాత కూడా తలించివున్నంత ఘనతపొందే కొందరిలో ఆయన ఒకరు"

## అరేబియా సముద్రంలో మత్స్య సంపదను సద్వినియోగం చేయడంలో ఇండియాకు పూర్తిగా తోడ్పడగలమని నార్వేజియన్ రాయబారి టాబ్‌టాస్ క్రిస్టియన్ ప్రకటించినట్టు క్విలన్ వార్త.

## "విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్ణయంలో మార్పులేదు"

### అనుకున్న కాలానికి పూర్తిఅవుతుందని మంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం ప్రకటన

బెంగుళూరు, మే 5— విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం గురించి తమ పిల్లియాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చుకొనేదేనని కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం నేడు ప్రకటించాడు.

రెండు ఉక్కు ఫ్యాక్టరీలు అనుకున్న సమయానికే ఏర్పాటు అవుతాయని ఆయన చెప్పాడు.

దక్షిణ మండలం కాంగ్రెస్ సదస్సులో రెండవరోజు సమావేశంలో ఆయన ప్రసంగించాడు.

### మంచినీటి సరఫరా

అనుదవ ప్రణాళికలో మంచినీటి సరఫరా పథకాలకు అయిదు సంవత్సరాలకు రూపాయలు కేటాయించినట్టు శ్రీ కుమార మంగళం చెప్పాడు.

కిలోమీటరు దూరంలోపు నివసిస్తున్న 90 వేల గ్రామాలు ప్రస్తుతం దేశంలో వున్నాయని ఆయన చెప్పాడు.

ఈ గ్రామాలలో మంచినీటి బావులు త్రవ్వవలసిన అవసరం వుందని ఆయన చెప్పాడు.

దేశంలో అడవులను ధ్వంసం చేస్తున్నారని ఆయన ఆందోళన వెలిబుచ్చాడు. విపులమైన సూచన ప్రకారం మొత్తం టిమిళనాడు 33 శాతంలో అడవులు వుండాలని ఆయన అన్నారు.

గ్రామాలకు వెళ్ళి అడవుల ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించాడు.

గోధుమ, బియ్యం టోకు వ్యాపారం స్వాధీనాన్ని గురించి ప్రస్తావించి ఆయా ప్రాంతాలలోని కాంగ్రెస్‌వాదులు ప్రజల కనీసావసరాలు పొందేటట్టు చూడాలని ఆయన సూచించాడు.

## కంప్యూటర్‌తో ఎస్.ఎస్.సి. మార్కుల టాబ్యులేషన్‌కు స్వస్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— ఎస్. ఎస్. సి. విద్యార్థుల మార్కుల జాబితా తయారుచేయడానికి ఇప్పుడు ఉపయోగిస్తున్న కంప్యూటర్ యంత్రం గురించి ఫిర్యాదులు వచ్చిన కారణాన దాని బాధకాన్ని ఇక విడుదల చేయడం జరుగుతుంది. కంప్యూటర్ సరిగా పనిచేయడంలేదని దానివల్లనే ఎరేజ్ ఫలితాలు ప్రకటించడంలో వల్ల జాప్యం జరుగుతున్నదని పిర్యాదులలో పేర్కొనబడినది.

కంప్యూటర్ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పెనుకటి మాదిరిగానే సీనియర్ టీచర్లకు అప్పగించడానికి ఏర్పాటు జరుగుతున్నట్టు నేడు ఇక్కడి తెలియవచ్చింది.

ఈ నెల మొదటి తేదీన తెలంగాణా ప్రాంతంలో ఎస్. ఎస్. సి. మౌఖిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు 12 వ తేదీవరకు కొనసాగుతాయి. సుమారు 70 వేల మంది విద్యార్థులు ఎస్. ఎస్. సి. పరీక్షలకు హాజరు అవుతున్నారు.

జంటనగరాలలో ఎస్. ఎస్. సి. పరీక్షల నిర్వహణకు 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎస్ రామకృష్ణయ్య నిత్యం ఈ పరీక్ష కేంద్రాలను తరచు సందర్శించి అయా కేంద్రాలలో జరిగిన ఏర్పాట్లను, వాటి పరిస్థితిని గమనిస్తున్నారు.

కొన్ని కేంద్రాలలో విద్యార్థులు రాస్తున్నప్పుడు సంఘటనలు, పరీక్షల పర్యవేక్షకులలను బెదిరించిన సంఘటనలు జరిగినట్టు వార్తలు అందాయి. కొన్ని ప్రాంతాలలో కొందరు వ్యక్తులు విద్యార్థులకు బోగస్ పరీక్ష ప్రశ్నాపత్రాలను అమ్ముతున్నట్టు తెలియవచ్చింది.

ఎస్. ఎస్. సి. పరీక్ష పర్యవేక్షకులుగా నియుక్తులైన ఉపాధ్యాయులకు ఇప్పటివరకే మొత్తం పారితోషికాన్ని పూర్తిగా ఇవ్వకపోయినా దానిలో కొంత వారికి ఇప్పుడే ముట్టచెప్పడం వారి పారితోషికం చెల్లింపులో కొంత మార్పు వచ్చినట్టే తోచింది వచ్చు.

# ప్రత్యేక రాష్ట్రసాధన కార్యక్రమం

## ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితిచే ఉప సంఘం నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యేక రాష్ట్రవాదులైన కాంగ్రెసు లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యుల కార్యకలాపాలను సమన్వయపర్చే మార్గాన్ని తనుగానే సమితం ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి నేడు ఉపసంఘాన్ని నియమించింది.

ఆ సబ్ కమిటీలో శ్రీయుతులు పి. ఐసిరెడ్డి, (కన్వీనర్), వి. కృష్ణమూర్తినాయుడు, సి. సుబ్బారాయుడు, ఆర్. దశరథరామిరెడ్డి, కె. ఓబులరెడ్డి, ఎం. టి. రాజు, ఎ. వెంకటరెడ్డి, శ్రీమతి కె. కమలకుమారి సభ్యులుగా వున్నారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం ఆందోళన ప్రారంభించేందుకు అవసరమైన కార్యక్రమాన్ని తయారుచేయడానికి కూడా మరొక ఉపసంఘాన్ని నియమించింది. ఆ కమిటీ మే 28 లోగా సమితికి నివేదిక సమర్పించాలి.

ఆ కమిటీలో శ్రీయుతులు జి. శ్రీరాములనాయుడు, కె రోశయ్య, కె. వెంగళరెడ్డి, గోపాలకృష్ణ నాయుడు, పి. రాజగోపాలనాయుడు, పీటర్‌పాల్, ఎమ్. టి. రాజు, వీరప్ప, ఎ. భాస్కరరావు, వెంగళ్ళ సత్యనారాయణ, కె. సత్యనారాయణ.

## సిద్దిపేట కాలేజీ విద్యార్థుల పరీక్షలు

హైదరాబాద్ మే 6— సిద్దిపేట ఆర్ట్స్, సైన్స్ కాలేజి బి. ఎస్. సి. అభ్యర్థుల పార్ట్ II ప్రాక్టికల్ పరీక్షలు హైదరాబాద్, నిజాం కాలేజీలో ఈ నెల 14 వ తేదీనుంచి జరుగుతాయని ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

## వేర్పాటు కాంగ్రెసు వాదుల నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

ఎక్కించి ప్రజలముందు పుంచడమే మా కర్తవ్యం.

శ్రీ నరసింహారావు పైవిధి నివదులలోనే కాక ఇతర అనేక అంశాలపై కూడా కొనసాగుతున్న కాంగ్రెసువాదుల కార్యకలాపాలను సమన్వయ పరచడానికి ఎనిమిది మంది సభ్యులతో ఒక కమిటీని నియమించింది.

ఆ సబ్ కమిటీలో శ్రీయుతులు పి. ఐసిరెడ్డి (కన్వీనర్), వి. కృష్ణమూర్తినాయుడు, సి. సుబ్బారాయుడు, ఆర్. దశరథరామిరెడ్డి, కందుల ఓబులరెడ్డి, ఎం. టి. రాజు, ఎ. వెంకటరెడ్డి, శ్రీమతి కె. కమలకుమారి.

పోరాట కార్యక్రమాన్ని రూపొందించడానికి శ్రీ మునుస్వామి నాయకత్వాన మరొక కమిటీని నియమించారు. ఈ కమిటీ తన నివేదికను మే 25 వ తేదీలోగా సమర్పించాలి.

కమిటీ సభ్యులు: శ్రీయుతులు మునుస్వామి, జి. శ్రీరాములు నాయుడు, కె. రోశయ్య, కె. వెంగళరెడ్డి, ఎం. గోపాల కృష్ణారెడ్డి, పి. రాజగోపాల నాయుడు, పీటర్ పాల్, ఎం. టి. రాజు, ఎ. వీరప్ప, ఎ. భాస్కరరావు, వి. సత్యనారాయణ, కె. సత్యనారాయణ.

### శ్రీ సి. వి. కె. రావు వ్యాఖ్య

కాంగ్రెసు నుంచి తామంతా వైదొలగుతున్నట్టు రెండు నెలల క్రితమే ప్రకటించి, ఇప్పుడు కాంగ్రెసు సభ్యులో కాదో తెలియకుండానే పార్టీలోనే వుండిపోతామంటూ ప్రజలను మభ్యపెట్టడం కిరాయిలు పుచ్చుకొన్న భాట్య పిల్లలను కనేందుకు పిత్తతోనే కలిసి వుంటాను అన్నట్టుగా వున్నదని శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ఒక ప్రకటనలో అభివర్ణించాడు.

## హైదరాబాద్ శ్రీ సంజీవయ్య వర్ధంతి కార్యక్రమం

హైదరాబాద్, మే 6— రేపు ఉదయం గం॥ 7.30 వి.॥ నుంచి 9.30 వి.॥ వరకు పట్టిడ్డ వద్ద భజనలు "సంజీవయ్య మాటే" చర్చనం జరుగుతాయి.

రాత్రి 7.00 గంటలకు సంజీవయ్య-ప్రతిమ వద్ద వర్ధంతిసభ న్యూటోగిగూడా కమ్యూనిటీ హాలులో జరుగుతుంది. మాజీ మంత్రి శ్రీ ఎమ్. ఆర్. శ్యామారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు ఎమ్. కుమారి, ఎం. భద్రపాణి, పోతుపాటి నాగభూషణరావు, గంగాధర్, నాగిశెట్టి ప్రసంగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా కేంద్ర వాణిజ్య, కార్మిక మంత్రిగా ఎనలుగు అతి సింది పేద ప్రజలకు ఆశాకాంతి పేద చేసిన శ్రీ సంజీవయ్య ప్రథమ వర్ధంతి సభలో పాల్గొనవలసిందిగా అందరికీ వెంకటరావు నగర సంఘం వారు విజ్ఞప్తి చేసింది.

## రాష్ట్రానికి మేనెలకు 25 వ

# "రాజకీయ ప్రమాణాలను కాపాడని ప్రతిపక్షాలు"

## ఆగ్రా కాంగ్రెస్ కన్వెన్షన్‌లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమర్శ

ఆగ్రా, మే 6— నేడు ప్రతిపక్షాలు ప్రజలను ప్రక్కదారులు పట్టించడానికి దేశంలోని రాజకీయ ప్రమాణాలను దిగుజార్చడానికి ప్రయత్నిస్తున్నవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఆరోపించారు.

ఇక్కడ డివిజనల్ కాంగ్రెస్ సదస్సులో మరి తరువాత ఒక బహిరంగ సభలోను ప్రసంగిస్తూ, ప్రజల దృష్టిని ప్రధాన సమస్యలనుండి మరలించడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ పార్టీలు అసత్య ప్రచారం సాగిస్తున్నవని ఆమె పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య మంటే ప్రతిపక్షాలు సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రభుత్వాన్ని దుయ్యబట్టడమే అత్యంగా పెట్టుకోవడం కాదని శ్రీమతి గాంధి అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీ తమ సిద్ధాంతాలను ప్రజల ముందుంచాలని. ఈ ప్రతిపక్షాలకు విధానమంటూ లేనందున అవి ప్రజలముందు ఏ విధానాలనూ పుంచడం లేదని ఆమె అన్నారు.

దేశాన్ని కమ్యూనిజంవైపు నడుపుతున్నట్లు తనను విమర్శించినవారే. పార్లమెంటులో మార్క్సిస్ట్ పార్టీ వారితో చేతులు కలిపారని శ్రీమతి గాంధి అన్నారు.

'మా పార్టీ కమ్యూనిజంను అనుసరించదు' అని ఆమె వివరించారు.

ఈ వర్గాల వారు ఆర్థికాభివృద్ధి విషయంలో చైనాను ఆదర్శంగా చూపుతున్నారని. చైనా ఆర్థికాభివృద్ధిని బలప్రయోగంద్వారా సాధించిందని. ఇండియా శాంతియుత పద్ధతులలో ఆర్థికాభివృద్ధి సాధనకు కృషి చేస్తున్నదని ఆమె అన్నారు.

పేదరికాన్ని, సోషలిజం వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించాలని శ్రీమతి గాంధి పూనించారు. పేదరికం నిర్మూలనకు అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె అన్నారు.

పేదరికాన్ని ఏదో ఒక రోజులో నిర్మూలించడం సాధ్యం కాదని. ఫ్యాక్టరీలలోను, పొలాలలోను ఉత్పత్తిని హెచ్చిస్తూ క్రమంగా దానిని నిర్మూలించాలని ఆమె అన్నారు. ఈ లక్ష్యసాధనకు స్వాతంత్ర్యం పోరాటం నాటి త్యాగభావం, సేవాతత్పరత అవసరమని ఆమె అన్నారు.

పేదరికి ఇంతవరకు పూర్తి సాంఘిక న్యాయం లభించలేదని. ఇట్టి పరిస్థితి ప్రజలు ఎక్కువకాలం సహించబోరని ఆమె విశదపరిచారు.

### ఆంధ్రప్రదేశ్ విభజన సమస్య

ఆంధ్రప్రదేశ్ విభజనకోసం జరుగుతున్న ఆందోళనలో కొన్నిప్రతిపక్షాల పాత్ర గురించి భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణను వ్యతిరేకించినవారే ఇప్పుడు రాష్ట్రవిభజన వాదాన్ని బలపరుస్తున్నారని ఆమె అన్నారు. దీనిని పార్టీ ప్రయోజనాల కోసం చేస్తున్నామా లేక ప్రజల కోసం దేశం కోసం చేస్తున్నామా? అని ఆలోచించాలని ఆమె సూచించారు.

దేశం ఆర్థిక చిక్కులను ఎదుర్కొంటున్న దశలో ఇట్టి విభజన జరిగితే ప్రజల ఇబ్బందులు ఇంకా పెరగవా? అని ఆమె ప్రశ్నించారు.

ఏమైనా ఇట్టి అంశాలపై నిర్ణయం పూర్తిగా శాంతి నెలకొనేటట్లు తీసుకోవలసి వుంటుందని. హింసాత్మక చర్యలు జరుగుతున్న కాలంలో కాదని శ్రీమతి గాంధి అన్నారు.

### ఢిల్లీ తిరిగి రాక

న్యూఢిల్లీ, మే 5— కేరళ, బెంగుళూరు, ఆగ్రా పర్యటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజధాని నగరానికి తిరిగివచ్చారు.

తిరువేంద్రంతో సహా మరి తొమ్మిది స్టేషన్‌లో 1974 మార్చి అక్టోబర్‌గా వ్యాపార ప్రకటనలను ప్రసారం చేయడాన్ని నారంభించమన్నట్టు కేంద్ర ప్రభుత్వం రేడియో. సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీరసింహ తెలియజేశారు.

# శ్రీ రాయ్ నియామకం

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ మద్దతు

కలకత్తా, మే 6— శ్రీ ఎస్. ఎన్. రాయ్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్రం గైకొన్న చర్యకు పశ్చిమ బెంగాల్ శాసనసభ నేడు మద్దతు ప్రకటించింది.

రాజ్యాంగానికి లోనిచ్చుగానే ఈ నియామకం జరిగినట్టు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నది.

బారిష్టరు, ముఖ్యమంత్రి అయిన శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ రాజ్యాంగపు సాంఘిక దృక్పథాన్ని బలపరచడానికే ఈ నియామకం జరిగిందని చెప్పారు.

శ్రీ రాయ్ ముఖ్యంగా మాజీన్యాయమూర్తి 'శ్రీ హెగ్డే దాడి' గురించి ప్రస్తావిస్తూ, ప్రధాని, కేంద్ర ఉక్కు-గనుల శాఖ, న్యాయ శాఖల మంత్రులపై దాడి జరిపేముందు శ్రీ హెగ్డే తన అర్హతలను విరూపించుకొనవలసివుందని పేర్కొన్నారు.

శ్రీ హెగ్డే రాజ్యసభ సభ్యుడుగా వుండగా ఆయనను మైసూర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించడం జరిగింది. ఆ సమయంలో ఆయన అంతరాత్మ అందుకు అంగీకరించిందా? అని శ్రీ రాయ్ ప్రశ్నించారు.

ప్రధానిని, తదితరులను విమర్శించడం శ్రీ హెగ్డే ప్రారంభించడంవల్ల. ఆయన పెక్కు విచర్యలను ఎదుర్కొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

మైసూరు హైకోర్టు బెంచిలో చేరడానికి ముందు తన మొత్తం ఆదాయం ఏమిటో శ్రీ హెగ్డే ప్రజలకు చెప్పుకోవలసి వుందని శ్రీ రాయ్ చెప్పారు.

శ్రీ గ్రోవర్ కూడా పెక్కుమంది న్యాయమూర్తుల సీనియారిటీని అధిగమించి సుప్రీంకోర్టు జడ్జీ అయ్యారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇంకా పెక్కుమంది పత్రికలు ప్రసంగించవలసి వున్నా, శ్రీ రాయ్ గంటసేపు ప్రసంగించడంవల్ల వారు ఉపసంహరించుకున్నారు. హర్షధ్వానాల మధ్య తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది.

# అమెరికా రోదసీ పరిశోధనా కేంద్రం: రిహార్సల్స్

కేప్‌కెనడీ, మే 6— అమెరికా మే 14 వ తేదీన ప్రయోగించనున్న మొదటి రోదసీ కేంద్రంలో తొమ్మిది రోజుల రిహార్సల్స్ నిమిత్తం రోదసీ యాత్రికులు నిన్న రోదసీ నౌకలో ప్రవేశించారు.

రోదసీ దుస్తులు ధరించిన ముగ్గురు రోదసీ యాత్రికులు నవరించబడిన ఆపోలో నౌకలో ప్రవేశించారు.

ఈ కార్యక్రమం జయప్రదంగా జరిగినట్టు ప్రకటించారు.

పశ్చిమ జర్మనీ విమాన దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ గ్యాంథర్‌రాల్ హైదరాబాదులో సాలార్ జంగ్ మ్యూజియంను సందర్శించినప్పటి చిత్రం

# "ప్రజలమధ్య పనిచేస్తూ ప్రగతి నిరోధక శక్తులను ప్రతిఘటించండి"

## రిపబ్లిక్ పునాదుల పరిరక్షణకై కాంగ్రెస్ కార్యకర్తలకు బెంగుళూరు సదస్సు విజ్ఞప్తి

బెంగుళూరు, మే 6— ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసి యదాశక్త నరిస్థితి కొనసాగించ చూసే అభివృద్ధి నిరోధకులు, అవకాశవాదుల ప్రయత్నాలను ఎదుర్కొనేందుకు కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలతో కలసి చురుకుగా కృషి చేయాలని దక్షిణ మండలం కాంగ్రెసు సమావేశం విజ్ఞప్తి చేసింది.

'రాజకీయ పరిస్థితి' నేడు ఆమోదించిన ఒక తీర్మానంలో ఆర్థిక స్వావలంబన, వ్యత్యాసాల నిర్మూలన లక్ష్యంద్వారా పురోగమించడానికి దేశం సిద్ధంగా వున్నదని పేర్కొన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి దేవరాజ్ ఉర్స్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ప్రజాస్వామ్యం పేరుతో, ప్రజల పేరుతో సామ్యవాద ఆర్థిక వ్యవస్థ దిక్కుగా వాగి పిలవాలపై యుద్ధం జరుగుతున్నదని. దేశం అభివృద్ధికి నిరోధించడమే వారి లక్ష్యమని, ఇందుకుగాను వారు హింసా ధోరణుల వంటి ఎత్తడులను మార్చాను పిరోధించేందుకు అనుసరిస్తున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వంస్థలకు విఘాతమైన ప్రమాదం అవకాశవాద శక్తుల నుంచేనని. వీటిని ఎదుర్కొని ఓడించాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా కల్గిన అయిదవప్రణాళిక పరిశీలన పత్రం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పరోక్ష తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదం తెచ్చిపెట్టే "అనవసర హడావిడి" పట్ల ప్రజలు జాగరూకులై వుండాలని రాజకీయ తీర్మానం హెచ్చరించింది.

భూ సంస్కరణలు, కోకింగ్, నాన్ కోకింగ్ బొగ్గు గనుల జాతీయకరణ, ఆహార ధాన్యాల బోకు వ్యాపారం స్వాధీనం జుడీషియరీలో మార్పులు మొదలైన అత్యవసర చర్యలవల్ల "ఈ హడావిడి" నిర్వహించబడుతున్నదని ఆ తీర్మానం పేర్కొన్నది.

"సోషలిజం దిక్కుగా సాగుతున్న మన పురోగతిని అడ్డుకొనే ప్రయత్నాలను మనం అనుమతించరాదు. కనుక మన రాజకీయ జీవితంలో ఈ కొత్త సంక్షుభితలను తుదముట్టించడానికి కాంగ్రెసు పాటుపడాలి" అని తీర్మానం పేర్కొన్నది.

ఏప్రిల్ 17 వ తేదీన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానంలో ఉదహరించిన కార్యక్రమాన్ని అమలుచేయడంద్వారా మాత్రమే ఇది సాధ్యమని ఆ తీర్మానంలో పేర్కొనడం జరిగింది.

టూనంస్కరణల అమలులో కాంగ్రెసు కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.

ఆహార ధాన్యాల పంపిణీ పథకాన్ని అవాంఛనీయ శక్తులు దోచుకోకుండా, చౌకధరల దుకాణాలను రద్దుచేయడం పనిచేయాడాలు పథకాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ. ఏప్రిల్ 17 వ తేదీన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థించింది.

ఆయువ ప్రణాళిక ప్రతి దశ అమలులోను ప్రజలు పాల్గొనేటట్టు చూడడానికి పెద్ద ఎత్తున ఒక ఉద్యమం ప్రారంభించాలని ఆ తీర్మానం పేర్కొన్నది.

# షా వాలెస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాల్‌కు వీడ్కోలు

## విజయవాడ సభలో పత్రికలు, ఉద్యోగులచే

విజయవాడ, మే 6— పత్రికలలోని షా వాలెస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. ఎ రెడ్డి. హాలీ ఎదీ పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో ఆయనకు నిన్న ఇక్కడి హోటల్ నటరాజ్‌లో జరిగిన వీడ్కోలు రాష్ట్రంలోని నెల్లూరు, గుంటూరు, విజయవాడ ప్రాంతాలలో షా వాలెస్ కంపెనీ డీలర్లు, ఉద్యోగులు, కాడేలిలోని మిక్సింగ్ వర్క్సు, విజయవాడలో బి "లిక్కర్" డివిజన్ ఉద్యోగుల సంయుక్తంగా ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

సభకు (శ్రీ) అన్నె సంజీవయ్య బొడిరి అధ్యక్షత వహించారు. సభలో సంస్థ పత్రికల తరపున శ్రీయుతులు వై. గోవిందు చెట్టి (నెల్లూరు), పి వి. రమణయ్య (గుంటూరు) సందర్భ ప్రాముఖ్యాన్ని ప్రసంగించారు. ఉద్యోగుల తరపున జీనియర్ పేర్సనల్ ఎగ్జిక్యూటివ్ (శ్రీ) జి వాసుదేవరావు (శ్రీ) డి. ఎ. రెడ్డు. హాలీ షాలెస్ సంస్థ అభివృద్ధికి తన చేసిన కృషిని ప్రస్తావించి ఆయన సేవా పరిధిని ప్రస్తుతించారు.

ఆయనకు పత్రికల ఉద్యోగుల తరపున (శ్రీ) ఎం. కె. కుమార్ వీడ్కోలు పత్రాన్ని సమర్పించారు.

(శ్రీ) హాలీ తనకు జరిగిన సత్కారానికి ఉద్వేగభరిత సమాధానం చెప్పారు.

పరివర్తనాన్ని ఫ్యాక్టరీ జనరల్ మార్కెటింగ్ డిజనల్ మేనేజర్ (శ్రీ) ఎ. రెడ్డు. కోట్లు. (శ్రీ) ఎం. కె కుమార్‌కు కూడా స్వాగతం చెప్పారు.

అంతకుముందు (శ్రీ) ఎం. కె. కుమార్ తనకు (శ్రీ) హాలీతో గల పరిచయాలను వివరాలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు.

సభలో ఫెరెనైర్ మార్కెటింగ్ జనరల్ సేల్స్ మేనేజర్ (శ్రీ) బి.జె. బెంజమిన్ కూడా మాట్లాడారు.

ఏరియా మేనేజరు (శ్రీ) రాధాకృష్ణన్ పనకు హాజరైన ప్రముఖులలో కలరు. సభకు 500 మంది హాజరైనారు. పత్రికల తరపున (శ్రీ) ఎ. పంజీవయ్యచారిరి. ఉద్యోగుల తరపున (శ్రీ) జి. వాసుదేవరావు (విజయవాడ) కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియా అంచనాలపట్ల సోవియెట్ ఏకీభావం

## సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు చేసిన ప్రతిపాదనలపట్ల పాక్ వైఖరి గురించి

మాస్కో, మే 5— భారత ఉపఖండంలో సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు ఇటీవల ఇండో-బంగ్లాదేశ్ ప్రభుత్వాలు చేసిన ప్రతిపాదనలపట్ల పాకిస్తాన్ వైఖరిపై భారత ప్రభుత్వం అంచనాలు, అవగాహనలో సోవియెట్ యూనియన్ పూర్తిగా ఏకీభవిస్తున్నది.

అధికారికంగా అందిన సూచనలనుబట్టి, ఈ ప్రతిపాదనలకు పాకిస్తాన్ త్వరితగతిన, అనుకూలంగా సమాధానం ఇవ్వగలదన్న సోవియెట్ యూనియన్ ఆశలు సన్నగిల్లినట్టు తెలుస్తున్నది. అయినప్పటికీ ఈ విషయంలో మాస్కో కృషి కొనసాగుతుంది.

సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు చేసిన ప్రతిపాదనలకు పాక్ సమాధానం ఇవ్వకలో జరిగే విలంబన బయటి శక్తులకు సాయపడగలదన్న ఆందోళన ఇక్కడి కావస్తున్నది.

భారత ఉపఖండంలో పరిణామాలను గురించి ఇక్కడి భారత రాయబారి డాక్టర్ షెల్వంకర్, సోవియెట్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి వికొలయ్ విద్యమిన్‌తో నిన్న చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రత్యేక దూత శ్రీ ఎం. అహ్మద్ రెండు రోజులపాటు ఇక్కడ ఉండి నేడు ఇదియం తూర్పుబెర్లిన్ బయలుదేరి వెళ్ళారు. ఇక్కడ వున్న సమయంలో (శ్రీ) అహ్మద్ సోవియెట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్‌తో ఒక గంటసేపు చర్చలు జరిపారు.

# "ఇందిరా బ్రిగేడ్" రాష్ట్ర శాఖ

## వెయ్యి మందితో ప్రమాణ స్వీకారోత్సవం

హైదరాబాద్, మే 6— ఇందిరా బ్రిగేడ్ రాష్ట్రశాఖ సమావేశం మొన్న గాంధీభవన్‌లో శ్రీ టి అంజయ్య అధ్యక్షతన జరిగింది.

వెయ్యి మంది వలంటీర్లు మంచి అభిరుచి గల కమాండెంటు (శ్రీ) మనిక్ అహ్మద్‌ఖాన్ ప్రమాణస్వీకారం చేశారు.

ప్రముఖులు లక్ష్మణదాస్, చక్రపాణి, మనోహర్ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వం పైన, ఆమె అభ్యుదయ విధానాలపైన నమ్మకముంది. ఇందిరా బ్రిగేడ్‌లో పనిచేయవలసిందిగా యువకులకు విజ్ఞప్తి చేశారు.

# డేవిస్‌కప్ పోటీలు

## ఇండియా ఓటమి

మద్రాస్, మే 5— తూర్పుమండలం డేవిస్‌కప్ ఇంటర్ జోన్ పోటీల ఫైనల్స్‌లో ఇండియా జట్టుపై ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది.

నిన్న రెండు సింగిల్స్ మ్యాచ్‌లలో గెలుపొందిన ఆస్ట్రేలియా జట్టు నేడు డబుల్స్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా అజేయమైన 3.0 ఆధిక్యత సంపాదించింది.

డబుల్స్ మ్యాచ్‌లో జాన్ స్కాలాంచ, జియాద్ మాసరీ కలిసి విజయ్ అమృత్‌రాజ్, జైదీప్‌జన్ లాల్‌లను 4-6, 6-2, 7-5 6-3 స్కోరుతో ఓడించారు.

రేపు రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# హైదరాబాద్‌లో బలహీన వర్గాల, మైనారిటీల సభ

## ఆగస్టు మాసంలో ప్రధానిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— గుంటూరులో జనరల్ సమావేశం జయప్రదంగా జరగడంతో జూన్, జులై మాసాలలో వరుసగా వివిధ ప్రదేశాలలో అఖిల ప్రాంతీయ సమావేశాలు జరపాలని అఖిలభారత బలహీన వర్గాలు, మైనారిటీల సమాఖ్య నిర్ణయించింది.

ఈ సభయాన్ని నిన్న ఇక్కడ పత్రికావిలేకరుల సమావేశంలో పేర్కొంటూ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సయీద్ అన్వర్ హుస్సేన్, ఆగస్టు నెల ప్రాంతంలో రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్‌లో జరుగగలదని. ఆ సమావేశానికి ప్రారంభోత్సవం చేయగలరని ఆశిస్తున్నట్టు ప్రధానితో సంప్రతింపులు జరిపిన విషయం సమావేశం చేసి నిర్ణయించడం జరుగుతుందని తెలియజేశారు.

గుంటూరు సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను గురించి ప్రస్తావిస్తూ (వాటిలో ఒక తీర్మానం సమగ్ర ఆంధ్రప్రదేశ్‌ను మద్దతుగా చేయడం). బలహీన వర్గాల వారు రాజకీయంగా జాగృతం అయినవారని. వారికి మంచి ఎక్కడ, చెడు ఏదో తెలుసునని శ్రీ అన్వర్ హుస్సేన్ చెప్పారు.

### కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గం

అఖిలభారత మైనారిటీలు, బలహీన వర్గాల సమాఖ్య కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షుడుగా (శ్రీ) మిద్దె రామకృష్ణారావు వుంటారు.

కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గం ప్రేక్షకుడిగా శ్రీ అన్వర్ హుస్సేన్ ప్రకటించారు.

ఉపాధ్యక్షులు: శాసనసభ్యులు శ్రీయుతులు కనుమూరి సోమేశ్వరరావు, కళారి సత్యనారాయణరావు, శ్రీమతి సరోజినీ ఆనందరావు. ప్రధాన కార్యదర్శి: (శ్రీ) సుందర కనకారావు. నిర్వహణ కార్యదర్శులు: శ్రీయుతులు పి. బుల్లయ్య, ఎస్. నారాయణరావు.

# 'ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

## రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్‌కు శ్రీ ఎం. గిరిధరరావు ప్రభృతుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 5— రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని శాసనమండలి సభ్యులు శ్రీ ఎం. గిరిధరరావు విమర్శించారు.

గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్‌కు ఒక జ్ఞాపకపత్రం సమర్పిస్తూ, ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"పిదుట్రోలు కనీసాలలో పది సంవత్సరాలనుంచి పనిచేసే ప్రిన్సిపాల్, 20 సంవత్సరాలుగా పనిచేసే అసిస్టెంట్ మేనేజర్ అక్రమంగా తొలగించబడినారు. చలకలూరిపేట కాలేజీలో పాలగు ఎళ్ళు సర్వీస్‌గల కొందరు అధ్యాపకులు ఉద్యోగం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నది. మొదట కొంత ముడుపు చెల్లించి ఉద్యోగాలు పొందిన, ప్రతినెల జీతం కోసం పెట్టబడిన, ఎక్కడాన అయినా ఉద్యోగం కోల్పోయే పరిస్థితిలో వుండటం ఉపాధ్యాయులకు జరుగుతున్నవి.

వివిధ పాలకవర్గాలకింద పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఉద్యోగాల భద్రత కలిగించడానికై ఇప్పటివరకే ఉద్యోగుల శాసన సభలో ప్రవేశపెట్టబడుతుందని ఆశించాము, అది జరగలేదు. ఇప్పుడు ఆర్డినెన్స్‌ద్వారానైనా ఇతర పథకాలవలె ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ పాలకవర్గాలు చేసే అన్యాయాలను నిరోధించాలి" అని ఆయన అన్నారు.

జ్ఞాపక పత్రం సమర్పించినవారిలో శ్రీ గిరిధరరావుతో పాటు ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు, శ్రీ ఎస్. సుబ్బారావుకూడా వున్నారు.

# కేరళలో వెంపటి చినసత్యం బృందం నృత్య ప్రదర్శనలు

## 15 నుంచి ప్రారంభం

హైదరాబాద్, మే 6— రాష్ట్రంలో పర్యటించి సాంస్కృతిక బృందాలను మార్చడి చేసుకునే కార్యక్రమం క్రింద రాష్ట్ర సంగీత నాటక అకాడమి తరపున, వెంపటి చినసత్యం కూచిపూడి బృందం ఈ నెల కేరళలో పర్యటిస్తుంది. మన బృందం ఈనెల 15వ తేదీనుంచి వరుసగా కొజికోడ్, నకల్ పేట, త్రిచూర్, ఎర్నాకులం, త్రివేంద్రంలో ప్రదర్శనలు యిస్తుంది.

అదేవిధంగా కేరళ కథాకళి బృందం ఒకటి జూన్ నెలలో మనరాష్ట్రంలో పర్యటించి నెల్లూరు, విజయవాడ, పరంగల్లు హైదరాబాదు, అనంతపురం మొదలైన చోట్ల ప్రదర్శనలు యిస్తుందని అకాడమీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె ఆర్. పరమహంస నిన్న ఒక ప్రకటన చేశారు.

### డాక్టర్ పి. ఎస్. కృష్ణమూర్తి

హైదరాబాదు, మే 6— హైదరాబాదుకు చెందిన హోమియో వైద్యుడు డాక్టర్ పి ఎస్. కృష్ణమూర్తి లండన్‌లోని హోమియోపతి ఫ్యాక్టల్టీలో సభ్యుడుగా ఎన్నికైనారు. ఇటీవల ఈయన యూరప్, ఇంగ్లండులలో క్యాన్సర్ పరిశోధనచేసి వచ్చారు.

# బ్లాక్ మార్కెటీర్ల నుంచి చందాల వసూలు నిషేధం

## — శ్రీ హనుమంతయ్య సూచన

బెంగుళూరు, మే 5— బ్లాక్‌మార్కెటీర్ల నుంచి చందాలు తీసుకునే రాజకీయ పక్షాలపై ఒత్తిడి తీసుకురావాలని పార్లమెంటు సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి శ్రీ హనుమంతయ్య నేడిక్కడ దక్షిణ మండలం కాంగ్రెస్ సభ్యులతో మాట్లాడుతూ నొక్కిచెప్పారు.

నేడు దేశంలోని మొత్తం రాజకీయ వ్యవస్థ బ్లాక్ మార్కెటీర్ నుంచి, వ్యాపార వర్గాల నుంచి తెచ్చుకున్న చందాలపై ఆధారపడి బ్రతుకుతున్నదని ఆయన అన్నారు.

ఈ డబ్బులో హెచ్చు భాగం గుప్త దానమేనని, ఆటువంటప్పుడు "బ్లాక్ మార్కెటింగ్‌ను ఎలా అరికట్టగలం? ఏ ప్రభుత్వం భావించుకోంది" అని శ్రీ హనుమంతయ్య ప్రశ్నించారు.

కాంగ్రెస్ సంస్థ నుంచి ఆశించిన పనులను తొలగించాలని తాను నిరంతరం సంస్థను కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని ఈ శక్తులే ప్రజలలో సంస్థ ప్రతిష్ఠను మట్టికలుపుతున్నాయని అన్నారు.

1947 లగాయతు కాంగ్రెస్ సంస్థ ప్రతిష్ఠ పార్టీలోని అవినీతి శక్తుల కారణంగా మంట కలిసిపోతున్నదని శ్రీ హనుమంతయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని అల్పసంఖ్యాకుల పేజతో ప్రజలను కూడా దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు.

పై మాటలలో రాజకీయ పరిస్థితి గురించి ప్రస్తావించి వ్యవహారాలను చక్కదిద్దడానికి ఇప్పటికే సమయం మించిపోలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిస్థితి మెరుగు పరచడానికి ఏమి చేయాలో ఆయన ప్రధానికి, కాంగ్రెస్ అధ్యక్షులకి సూచించారు. అయితే ఈ విషయాన్ని విడమరచి చెప్పలేదు.

అసంతృప్త వర్గాలు పార్టీలో చీలికకు ప్రయత్నిస్తున్నారని ఎవరో వాదించే వాదం పొరబడినదేనని, అసంతృప్త వర్గీయులు పార్టీ ప్రయోజనాలకే పని చేస్తున్నారని ఆయన అన్నారు.

# వర్గీకృత ప్రకటన

## మెషినరీ

"ముందు చెల్లింపు" లేకుండాను మరియు తేలిక వాయిదా కొనుగోలు స్కీములక్రింద 'మోడీ'మెషీన్లు లభించును. వెల్డింగ్ ట్రాన్స్ ఫార్మర్లు, లేత్‌లు, ప్రింటింగు, కోత రంపములు, శ్రేష్ఠమైనవి. మిక్కిలి చౌకగా దక్షిణ భారతమంతా వేలకొలది మెషీన్లు పనిచేయుచున్నవి. అయిదు సంవత్సరముల గ్యారంటీ వెంటనే దెలియజేయండి. 'మోడి' 28/H పోస్టాఫీసు విత్తి. మద్రాసు-1.

# కంకిపాడు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

Roc No. 135/73 A 2 Dt 4-5-73

కృష్ణా జిల్లా, విజయవాడ తాలూకా కంకిపాడు గ్రామ పంచాయతీ పబ్లిక్ హెల్త్ పెట్రోల్టి, మరియు మీనియలు సిబ్బందికి దుస్తులు మరియు పాదరక్షలు సప్లయి చేయుటకుగాను 16-5-73 వ తేదీ బుధవారం సాయంత్రము గం. 4-00 వరకు పంచాయతీ కార్యాలయములో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని పేర్లు చెందుట్టి తీసుకొనబడును. ఆదేరోజు హాజరైన చెందుదారుల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

| వ.నెం. | వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1. | కంకిపాడు పంచాయతీ పబ్లిక్ హెల్త్ పెట్రోల్టి, మరియు మీనియల్ సిబ్బందికి దుస్తులు సప్లై చేయుట | రు. 50-00 |
| 2. | కంకిపాడు పంచాయతీ పబ్లిక్ హెల్త్ పెట్రోల్టి మరియు మీనియల్ సిబ్బందికి పాదరక్షలు సప్లై చేయుట | 10-00 |

(సం) కొండపల్లి వెంకటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

# కావలి మునిసిపాలిటీ టెండరు నోటీసు

Roc No. 526/73 B 2 తేది 4-5-73

ఈ దిగువ చెందరించిన వస్తువులు వగైరాలను 1973-74 సంవత్సరానికి సప్లయి చేయుటకు కావలి మున్సిపల్ ఆఫీసులో మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేక వారి అధికారం పొందినవారిచేగాని తే 24-5-73 వ గురువారం సాయంకాలం 4 గంటల వరకు సీలు చెందిన్లు స్వీకరించబడును. అదేరోజు సాయంకాలం 4-15 గంటలకు అప్పటికి హాజరుగానున్న చెందిదారుల ఎదుట వాటిని తెరువబడును.

చెందిదారులు చేయదలచినవారు రు. 1.00 లు మున్సిపల్ ఆఫీసులో చెల్లించి, చెందిదారులము, రశీదుపొంది, ఈ దిగువ చూపిన విధముగా ధరావతులను చెల్లించి, చెందిదితో దాఖలు చేయవలెను. సకలమైనవారిని చెందిదు, చెందిదు డిపాజిట్టు చెల్లించకుండా రాబడిన చెందిదు పరిశీలించబడవు. వివరములు, షరతులు వగైరా ఆఫీసు పని చేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1. | పైప్లనరీ, మరియు తెల్లకాగితములు రోనియో పేపరు, యింకు, పెన్సిల్సు వగైరా | రు. 100/- |
| 2. | ప్రింటింగు మరియు బైండింగు | 25/- |
| 3. | వీధి దీపములకు ఎలక్ట్రిక్ బల్బులు ట్యూబులైట్లు వగైరా | 250/- |
| 4. | మలేరియా "B" ఆయిల్ | 200/- |
| 5. | కొబ్బరినూనె, సబ్బులు సప్లయి | 200/- |
| 6. | 3 చెత్తబండ్లకు, 3 ఎద్దులు, 6 గురు మనుష్యులు సప్లయి | 400/- |
| 7. | 3 మరికిసీటి బండ్లకు, 3 ఎద్దులు 6 గురు మనుష్యులు సప్లయి | 400/- |
| 8. | కాన్వస్ బెల్టుసామానులు సప్లయి | 100/- |
| 9. | వ్యాక్సినేషను, మరియు అహార కల్తీ నిరోధక చట్టం క్రింద వస్తువులు సప్లయి | 25/- |
| 10. | పెయింటర్లు, కెంపాయి దీపపు సప్లయి | 30/- |
| 11. | పైప్లు, ట్యూబులు సప్లయి | 200/- |
| 12. | మన్నము సప్లయి | 50/- |

(సం) ఎస్. అప్పారావు,
కమీషనరు.

# తూర్పుగోదావరి, ఖమ్మం ఏజెన్సీ ప్రజల ఇక్కట్లు

## —ఇరువురు ప్రముఖుల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, మే 6— తూర్పుగోదావరి జిల్లా గిరిజన సంఘ అధ్యక్షులు, మాజీశాసన సభ సభ్యులు శ్రీ కారం దానన్నదొర విన్న ఇక్కట్ల మాట్లాడుతూ, మన్యపరం, రంపచోడవరం ఏజన్సీ తాలూకాలలో ఈ సంవత్సరం తీవ్రమైన దుర్భిక్షం నెలకొన్నట్టు తెలియచేశారు.

సరయిన నీటిపారుదల సౌకర్యాలు, వర్షాలు లేకపోడమన వరుసగా 1981, 1982 పనలేలకు చెందిన పంటలు రైతులకు పూర్తిగా దక్కలేదని. ఏనో కొన్ని మైనరు ఇరిగేషన్ చెరువుల కింద వున్న భూములు మాత్రమే కొద్దిగా పండాయని, మిగిలిన వ్యవసాయ భూములన్నీ "మాడు భూములు"గా మారిపోయాయని ఆయన అన్నారు.

పని వాటులు లేక, తిండి లేక మాడిపోతున్న ఏజన్సీ వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి ప్రజలు పట్టణం వెళ్లి ప్రాంతాలకు తరలిపోతున్నారని శ్రీ దానన్న దొర చెప్పారు.

ఋణ విముక్తి కిచట్టం పరిపరవల పరిధంగా వెళ్లి ప్రాంతంలోని ధనవంతుల మంచి గిరిజన రైతులు అప్పులు పొందలేక పోతున్నారని; ఆ కారణంగా గిరిజన కుటుంబాల జీవనోపాధి లేక విలవిలలాడిపోతున్నాయని ఆయన వివరించారు.

ఈ పరిస్థితులలోనే ప్రభుత్వం అధికారులు భూమిశిస్తు, వ్యవసాయ ఋణాలు, ఇతర బాకీలను తీర్చవలెనని గిరిజనులను పరిడి చేస్తున్నారని కాలం కలసివచ్చి బాగా పండటం వండితే వచ్చే సవలబడులో ఈ వసూళ్లను ప్రారంభించవచ్చునని, అంత వరకు ఆపుచేయుంటవలెనని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్.సి. సరీన్‌కు తాము విజ్ఞప్తిని సమర్పించినట్టుకూడా శ్రీ కారం దానన్నదొర తెలియజేశారు.

## ఖమ్మం జిల్లా

సుదిమళ్ళ, మే 6 — ఖమ్మంజిల్లా సుదిమళ్ళ మిత్రి అధ్యక్షులు శ్రీ పూనెం రామచంద్రయ్య ఈ కింది విధంగా తెలియజేశారు:

"గత రెండు సంవత్సరాలనుంచి కరవు పరిస్థితులు నెలకొనివుండడంవల్ల సుదిమళ్ళ గిరిజన సమితి ప్రజానీకం జీవనవృత్తి దొరుకక, కుటుంబమే ఎవలేని పాట్లు పడుతున్నారు.

పల్లెలలోని మంచినీటి బావులు పూర్తిగా ఎండిపోయి, ప్రజలు పూహించలేని ఇక్కట్లకు గురిఅవుతున్నారు. పైగా, పశువులకు త్రాగే నీరు లభించనందున పెద్ద గ్రామాలలో పశువులు మరణిస్తుడం కూడా జరిగినది.

గిరిజన ప్రజానీకానికి, ఏకో విధంగా పనులను కల్పించి వారిని ఆదుకోవలసి ఉద్దేశంతో ఎంపాయితీ సమితి ఉన్నప్పటికీ, నిధుల కొరతవల్ల ప్రభుత్వంనుంచి నిధులు ఇంతవరకు కరువు నివారణకై విడుదలకానందువల్ల ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నది.

ప్రభుత్వంవారు వెంటనే కరవు పనులు చేయించడానికి, మంచినీటి బావులను త్రవ్వించడానికి, నీరులేని మంచినీటి బావులను లోతుచేయించడానికి నిధులను సత్వరమే విడుదలచేసి, పేద గిరిజన ప్రజానీకాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాము. ఈ ఎస్టిమేటు కొనసాగిన పక్షంలో నీటిఎద్దడి, పనుల కొరతవల్ల ఆకలి బాధలు వంటించే ప్రమాదం వున్నదని ఆందోళన చెందుతున్నారు.

# గవర్నమెంట్ ఆఫీసులలో కుంభకర్ణుని నిద్ర

విశాఖపట్నం, మే 6— ఏ గవర్నమెంటు ఆఫీసుకు అయినా కాగితం దాఖలు చేయండి. పరిపాలనా పరమ పదసోపాన పటంలో మొదటిగడి అయిన లోయర్ డివిజన్ గుమస్తా పైఅధికారికి ఆ కాగితాన్ని తనిఖీ మూడువారాలలోగా దాఖలు చేయడం.

పరిపాలనా వ్యవహారాలలో తనకుగల 20 సంవత్సరాల అనుభవంతో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య, అలా అన్నారు.

ఛాలా సందర్భాలలో దాఖలు చేసిన కాగితంపై ఎట్టి చర్య అవసరంలేదని, ఆ కాగితాలను భద్రపర్చ వలసి వుంటుందని అన్నారు.

పరిపాలనా నిర్వహణలో ఆరోగ్యానికి మరొక ఉదాహరణంగా మరొక సంగతి చెప్పారు.

ఏదైనా ఒక నివేదికను సమర్పించడానికి 20 కాలమంచి ఒక సమస్యపై సమాచారం సేకరించడానికి ఇక ఒకే ఒక కాలం మిగిలివుంటే ఆ కాలమంచి సమాచారం సేకరించాలంటే నివేదిక సమర్పణకు గడువు అయిపోతుంది. తిరా సమాచారం వచ్చిన తరువాత ఆ నివేదిక కాలదోషం పట్టినదే అవుతుంది శ్రీ బుల్లయ్య పేర్కొన్నారు.

తన యూనివర్సిటీలో జరిగిన ఇటీవలి సంఘటనను ఆయన ఉదహరించారు.

1971 వ సంవత్సరానికి ఒక జిల్లా జనాభా వివరాలు అడిగితే తన ఆఫీసు సిబ్బంది 1961 లెక్కలు సమర్పించిందని. ఆ లెక్కలు 1967 లో అందినవని తెలియనేసిందని, 1971 లెక్కలు రావాలంటే 1977 వరకు పట్టవచ్చునని చెప్పినట్టు కూడా శ్రీ బుల్లయ్య పేర్కొన్నారు.

# ఢిల్లీలో తెలుగు పాఠశాల అభివృద్ధి కృషికి తోడ్పాటు

## కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు

న్యూఢిల్లీ, మే 6 — ఇక్కడి కరోల్ బాగ్ మాధ్యమిక పాఠశాల సహాయార్థం ఆ పాఠశాల కార్యవర్గంవారు మొన్న సాంస్కృతికకార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ప్రఖ్యాతగాయనచిత్ర హాస్యనటుడు శ్రీ టి.వి. రమణారెడ్డి గారడీ ప్రదర్శన, విజయవాడకు చెందిన కుమారి సుమ,కుమారి ఉమ,మాస్టర్ రమేష్ నృత్యప్రదర్శన చేశారు.

కార్యక్రమానికి ఢిల్లీ మెట్రో పాలిటన్ కౌన్సిల్ ముఖ్యాధికారి శ్రీ రాధారమణ్ ప్రధాన అతిథిగా విచ్చేశారు. పాఠశాల సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు.

కేంద్రమంత్రి, విద్యుత్శక్తి శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు రాజధానిలో ప్రాంతీయ భాషలు అభివృద్ధిచెంది జాతీయ సమైక్యతకు తోడ్పడవలెనన్నారు. పాఠశాల కార్యవర్గం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ వేమూరి అంజనేయశర్మ ఢిల్లీ నగర పాఠక సంస్థ పాఠశాల నిర్వహణకు తగిన ఆర్థిక సహాయం చేయవలెనని కోరారు.

పాఠశాల నిర్వాహక వర్గం అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రరావు గత 15 ఏండ్లుగా పాఠశాల అభివృద్ధికి జరిగిన కృషిని వివరించారు. లక్ష రూపాయల వసూలు తమ గమ్యమని. ఈ సంవత్సరం దాదాపు 25 వేలు వసూలు చేశామని శ్రీ రావు తెలిపారు.

కార్యదర్శి శ్రీ వాకాటి పాండురంగారావు వందన సమర్పణ చేశారు.

# ఫుడ్ కమిటీ సభ్యులచే చౌక దుకాణాల తనిఖీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంగారెడ్డి, మే 6— ఇక్కడి పలు సుమారు ఇరవై చౌక దుకాణాలలో సక్రమ పద్ధతులలో ఆహార పదార్థాలు ప్రజలకు సరఫరా అవుతున్నదీ లేదనే ఉద్దేశంతో స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ టి. గోపాలరావు ప్రమేయాత్మకంగా నూతన పద్ధతిని అమలు పెట్టారు.

ఎం.ఎల్.ఎ. శ్రీ వివర్తి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన ఫుడ్ కమిటీ ఒకటి ఇంతకుముందే ఇక్కడ ఏర్పడి వున్నది. ఇప్పుడు అందులో మరి సభ్యులు ప్రతిఒక్కరు ఒకటి. రెండు దుకాణాలను సందర్శించి వాటిలోని ఆహారపదార్థాలు సక్రమంగా ప్రజలకు అందేటట్టు చూడడానికి అధ్యక్షులు పట్టణంలోని అన్ని దుకాణాలను పరిశీలించడానికి వారి లెక్కలను తనిఖీ చేయడానికి సబ్ కలెక్టరు పూర్తిగా అధికారం ఇచ్చారు.

ఈ పద్ధతిద్వారా చౌక దుకాణాలలోని బియ్యం, గోధుమలు, మైదా, రవ్వ, జొన్నలు ప్రజలకుపూర్తిగా అందుబాటులోకి రాగలవని విశ్వసిస్తున్నారు.

కిరసనాయిల్ కూడా ఇప్పుడు ఏమాత్రం ఇబ్బంది లేకుండా లభిస్తున్నది.

ఇప్పటినుంచి బియ్యం కార్డుపై ప్రతి వారం మూడుకిలోలు ఇవ్వడానికి సబ్—కలెక్టర్ సమ్మతించారు.

వేడుకనగ నూనె కిలో రూ. 3.40 ల ప్రకారం మార్కెట్టులో లభించేట్లు వ్యాపారులతో సంప్రదించి ఏర్పాట్లు చేశారు.

మంచిరకం బియ్యం కిలో రు. 1.40 ప్రకారం రిటైలర్లకు నేరుగా రైస్‌మిల్లర్ల ద్వారా లభించడానికి కూడా సబ్-కలెక్టరు ఏర్పాట్లు చేశారు.

## జ్యోతిష పరిశోధనాలయం

సంగారెడ్డి, మే 6— ఇక్కడి శ్రీ మాదల రామచంద్రరావు స్థాపించిన "జ్యోతిర్మయి" భారతీయ జ్యోతిష పరిశోధనాలయానికి ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీ వై. సుబ్బారెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కాళ్ళంకి వెంకట సుబ్బయ్య, శ్రీ జె పద్మనాభశాస్త్రి సభలో ప్రసంగించారు.

## నెల్లూరులో మే డే ఉత్సవం

నెల్లూరు, మే 6— నెల్లూరులో మే డే దినోత్సవం నెల్లూరు ఎడ్డణకాలగ్రేగు, జిల్లా యూత్ కాంగ్రెసు, ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యాన జరిగింది. సభకు శ్రీ ఎల్.వి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. వట్టాభిరామిరెడ్డి కూడా సభలో ప్రసంగించారు.

## మునిసిపల్ కార్మికుల విజ్ఞప్తి

నాగ్గల తరగతి మునిసిపల్ కార్మికులు సుమారు 300 మంది యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి నాయకత్వాన ఇటీవల తమ కోర్కెలపై ఆక్టింగ్ మునిసిపల్ కమిషనర్‌కు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

# 'సాంఘిక దురాచారాల నిర్మూలనకు దీక్షాధారణ'

## నెల్లూరు 'సరస' సాహితీ సప్తాహ సభలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మే 6 — స్థానిక "తిప్పరాజు వేంకటసుబ్బయ్య" కళ్యాణ మండపంలో సాహితీ సప్తాహ ఉపన్యాస సభలను "సరస" సమితివారు నిర్వహించారు.

సప్తాహ ప్రారంభంలోనే ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ప్రథమ ఉపన్యాసంగా కందుకూరి వీరేశలింగంగారి సాహితీ సేవను ప్రవేశపెట్టిన నిర్వాహకులను అభినందిస్తూ వీరేశలింగంగారి గురించి ప్రసంగించేటప్పుడు ఆవేశం వస్తుంది. 19వ శతాబ్దంలో అస్తమించిన ఆంధ్రులలో కందుకూరి ప్రథమ గణ్యుడు. సాంఘిక దురాచారాన్ని రూపుమాపడానికి కందుకూరి కంకణం కట్టుకొన్నారు. కందుకూరి వంటి సాహితీవీరుడు మరొకడు కానరాడు" అని ప్రస్తుతించారు.

దీర్ఘాయుష్యాలైన సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి వీరేశలింగం గారివలె వీరులు కొందరు దీక్షాకంకణధారులై ఏనాటికైనా అని రూపుమాసిపోగలవని శ్రీ గోపాలరెడ్డి వక్కాణించారు.

ప్రతినిత్యం కార్యక్రమంలో ఏడుగురు నవ్యాంధ్ర కవుల సాహిత్యసేవల గురించి ప్రసంగాలను ఏర్పాటుచేశారు. ఆంధ్ర సాహిత్యంలో ప్రబంధాలనుంచి ప్రసిద్ధాలయిన ఎదు రాయబడ పద్యాలను కంఠస్థం చేసుకొని ఉపన్యాసాలను ఏర్పాటుచేశారు.

సభలలో సర్వశ్రీ గోనుకొండ వెంకట సుబ్బయ్య, కె.ఎస్. రామానుజాచార్యులు, ఎం. రామచంద్రప్రసాద్, మండపూడి కోదండరామిరెడ్డి, పి. సాయిప్రసాద్, పోలూరి హనుమజ్జానకీరామశర్మ, ఉదారి సుబ్బరామశాస్త్రి, కోట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇలపావులూరి కామేశ్వరరావు, సుబ్బి నిరసింహం, రామిరెడ్డి నారాయణరెడ్డి, "మోనా", కె. విజయలక్ష్మి ప్రభృతులు ప్రసంగించారు.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి సప్తాహ ఉపసంహారోపన్యాసం చేశారు.

విద్యా వక్తలను సత్కరించారు.

## పంచాయతీరాజ్ టీచర్లకు స్పెషల్ అలవెన్సులు

### శ్రీ సరీన్‌కు ఉపాధ్యాయ నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— ప్రభుత్వోద్యోగులతో సమానంగా పంచాయతీరాజ్ సంస్థల టీచర్లకుకూడా స్పెషల్ అలవెన్సులు చెల్లించాలని పంచాయతీరాజ్ టీచర్ల యూనియన్‌కు చెందిన ఇద్దరు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. యాదగిరి నేడు గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌ను కలసికొని పంచాయతీరాజ్ టీచర్ల సమస్యలకు సంబంధించిన 11 అంశాల విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

టీచర్ల జనరల్ ప్రొవిడెంట్ ఫండ్‌కు చేర్చిన మొత్తం సొమ్మును తిరిగి చెల్లించాలని, అన్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలలోను వి. ఇడి పోస్టులు సృష్టించాలని వారు కోరారు.

అన్ని తరగతులలోను సెలెక్షన్ గ్రేడ్ సృష్టించాలని, లిబరలైజ్డ్ పెన్షన్ పథకం అమలుజరపాలని, కాంట్రాక్టు సర్వీసులను క్రమబద్ధం చెయ్యాలని, పంచాయతీ రాజ్ సంస్థల అదుపునుంచి ప్రభుత్వ టీచర్లను ఉపసంహరించాలని కూడా వారు తమ విజ్ఞప్తిపత్రంలో కోరారు.

## ఒంగోలులో అష్టావధానం

ఒంగోలు, మే 6— స్థానిక వి.వి.ఆర్. మునిసిపల్ హైస్కూలులో మొన్న ప్రకాశం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి జె. వీరాస్వామి అధ్యక్షతన శ్రీ కోట వీరాంజనేయశర్మ అష్టావధానం చేశారు. శ్రీ చివుకుల కోటేశ్వరశర్మ స్వాగతం పలికారు.

సర్వశ్రీ వాసిలాల రామమూర్తి, చెరువు సత్యనారాయణశాస్త్రి, కోట విశ్వనాథం, గుర్రం సత్యనారాయణస్వామి, కోట వెంకటేశ్వరశాస్త్రి, చిల్లర భవానీశంకరరావు, చివుకుల సత్యనారాయణ, తంగెళ్ళ వెంకట సుబ్బయ్య పృచ్ఛకులుగా వ్యవహరించారు.

అవధానిని ఉచితరీతిన సన్మానించారు.

## రైలుక్రింద పడి బాలిక దుర్మరణం

విశాఖపట్నం, మే 6— పట్టణంలో గంట్ మీదుగావోయే రైలుక్రింద పడి మూడు సంవత్సరాల బాలిక తలిపోయిన సంఘటన మొన్న జరిగింది.

బాలిక రైలుపట్టాలు దాటుకుంటూ రైలువచ్చి ఆపై మీదుగా పోయినట్టు చెప్పబడుతున్నది.

# గ్రామీణ అభివృద్ధి పైలట్ ప్రాజెక్టు

## మహబూబ్‌నగర్ జిల్లా సమన్వయ సంఘం సమీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, మే 6— గ్రామీణ అభివృద్ధి పైలట్ ప్రాజెక్టు సమన్వయసంఘ సమావేశం ఇటీవల ఇక్కడ కలెక్టర్ శ్రీ ఎం. అమీనుల్ హసన్ అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

తొలుత ప్రాజెక్టు ఆఫీసర్ ఈ ప్రాజెక్టు క్రింద చేపట్టిన కార్యక్రమాలను వివరించి, వాటి పురోభివృద్ధిని తెలియజేశారు.

జిల్లా రెవెన్యూ ఆఫీసర్ శ్రీ టి. నాగరత్నం భూవిత్తు కార్యక్రమం గురించి వివరించారు. 18.84 లక్షల రూపాయలు వ్యయం అయ్యే 71 పనులు ప్రారంభించినట్టు, మొదటిదపా విడుదలచేసిన 5 లక్షల రూపాయలలో 3.15 లక్షల రూపాయలు వ్యయంచేసినట్టు తెలియజేశారు.

పని విధానంపై శ్రీ కె. కె. రెడ్డి, మరి కొంతమంది విత్తులు అసంతృప్తి వెల్లడించారు.

## 32 హరిజన కుటుంబాలకు ఇళ్ళస్థలాల పట్టాల పంపిణీ

నందిగామ, గ్రామంవద్ద 32 హరిజన, రెండు వెనుకబడిన కులాల కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలను కలెక్టర్ శ్రీ అనుదుల్లా ఏయిడ్, పరిషత్ ఛైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి ఇటీవల పంచిపెట్టారు. ఇకను వేసుకొనేందుకై ఇంటికి పందరూపాయల చొప్పున 3400 రూపాయలుకూడా పంచిపెట్టారు.

## భద్రాచలం: స్థానిక క్రైస్తవ దేవాలయాన్ని పునరుద్ధరణచేసే సందర్భంగా

విదుల సేకరణను పురస్కరించుకొని క్రైస్తవ యువ సమాజంవారు "రక్షణ" పాటకాన్ని దేవాలయం ఆవరణంలో మొన్న ప్రదర్శించారు.

# నిజాంసాగర్ ఆయకట్టు క్రింద సంకరజాతి పంటల సాగు

## జిల్లా కలెక్టరు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, మే 6— నిజాంసాగర్ రిజర్వాయర్ మట్టితో పూడుకుపోవడంతో నీటి పరిమాణం తగ్గుతున్నందువల్ల, దాని ఆయకట్టు కింద ఎక్కువ దిగుబడి నిచ్చే సంకరజాతి పంటలను వేయాలని జిల్లా కలెక్టరు శ్రీ మురయ సూచించారు.

1973 లో ఖరీఫ్ ప్రణాళిక కింద జిల్లా వ్యవసాయ శాఖ పంచాయతీరాజ్ అధికారులకు శిక్షణాకార్యక్రమానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఆయకట్టు కింద, వర్షపాతాన్ని వినియోగించుకుని మొదటి పంట, ఆ తరువాత మెట్టపంట చేపట్టి, రెండు పంటలు సాధించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

జిల్లాకు అవసరమైన విత్తనాలు, రసాయనిక ఎరువుల వివరాలను త్వరగా అందజేస్తే సమయానికి తీసుకునే అవకాశం కలుగుతుందని కలెక్టరు సూచించారు.

రుద్రూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం నియ్యం విషయాలు శ్రీ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, నిజామాబాద్ ఉదాహరణగా, రాష్ట్రంలో వరి పంటపై ప్రసంగించారు.

జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ బుక్షెట్ అరి స్వాగతం పలికారు.

దోమకొండ బి.డి.ఓ. శ్రీ గోపాలకిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మికుంట అభివృద్ధి సంస్థకు నాల్గు లక్షలు

## భూమి సర్వేకు కమిటి నియామకం

హుజూరాబాద్, మే 6 — కరీంనగరం జిల్లా హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట భూమి, నీటిపారుదల అభివృద్ధి సంస్థ కార్యవర్గ సమావేశం సంస్థ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. శ్రీనివాసన్ అధ్యక్షతన మొన్న జరిగినది.

సమావేశంలో సంస్థ విస్తీర్ణంలోని గ్రామాల భూములను అభివృద్ధి చేయడానికి తీర్మానించారు.

హుజూరాబాద్ సమితి కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో పరిధిలోని గ్రామాలలో భూమిని సర్వే చేయడానికి కమిటీని నియమించారు ప్రభుత్వం ఈ సంస్థకు వాటగు లక్షల రూపాయలను మంజూరు చేసినది.

కలెక్టర్ ఈ సంస్థ కార్యవర్గ సభ్యులుగా ఈ కిందివారిని నియమించారు: అధ్యక్షులు: శ్రీ వి.కె. శ్రీనివాసన్ కలెక్టర్, ఉపాధ్యక్షులు: శ్రీ మాధుర్ డి.ఆర్.టి., కార్యదర్శి: శ్రీ వి.వి. రాఘవరావు, జిల్లా సహకార అధికారి.

సభ్యులు: శ్రీ వనపారెడ్డి, జిల్లా పరిషత్ కార్యదర్శి, శ్రీ పి. జనార్దనరెడ్డి, శ్రీ వి. రాజేశ్వరరావు ఎం.ఎల్.ఎలు, శ్రీ కె. మోహనరావు, శ్రీ గులాం అహ్మద్, శ్రీ ఎస్. రాంగోపాల్‌రావు.

## హుజూరాబాద్ సమితి సమావేశం

హుజూరాబాద్, మే 6 — కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ వి. గంగాధరరావు అధ్యక్షతన మొన్న జరిగినది.

సమితిలో నెలకొనివున్న తీవ్రమైన పరిస్థితిని, మంచినీటి కొరతను సమీక్షించారు.

పశుగ్రాస అవసరతను, ప్రభుత్వం కరవు సహాయాన్ని సభ్యులు అర్థించారు.

వి. డి. ఓ. శ్రీ కె. గంగాధరం వందన సమర్పణం చేశారు.

## పలాస న్యాయవాదులు కోర్టుకు గైర్‌హాజరు

పలాస, మే 6— సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకం విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరి పట్ల నిరసన సూచకంగా స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు మొన్న కోర్టుకు హాజరుకాలేదు.

## లేపాక్షిలో కమ్యూనిటీహాలు

### భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, మే 6 — భారత సేవక్ సమాజ్ వారిచే నిర్మించిన అనుబంధాలు రంగస్థలానికి దాదాపు అనుబంధంగా ఉన్న రెండు గదులను లేపాక్షిలో కేంద్ర భారత్ సేవక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం. వాజపేయి లాంఛనంగా మొన్న ప్రారంభోత్సవం కావించారు.

సమాజ్ ఆంధ్ర శాఖ ప్రెసిడెంటు శ్రీసంపత్‌కుమార్ పరికి అధ్యక్షతవహించారు. జిల్లా భారత్ సేవక్ సమాజ్ ఉపాధ్యక్షులు, ఎంపాయితీ సర్పంచ్ శ్రీ ఎల్. వెంకట నారాయణప్ప స్వాగతం పలికారు.

అఖిల భారత సేవక్ సమాజ్ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు తమ విదేశ పర్యటనను భవాలను వివరించారు.

కొడిగెన హళ్ళి సమితి అధ్యక్షులు శ్రీ కె. నాగభూషణరెడ్డి, జిల్లా భారత్ సేవక్ సమాజ్ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాము, జిల్లా భారత్ సేవక్ సమాజ్ కార్యదర్శి: శ్రీ షేక్ సాహెబ్, సమాజ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ యం సుబ్బారావు కూడ సభలో ప్రసంగించారు.

స్థానిక బాసిరాజు ప్రౌఢ కళాశాల విద్యార్థులు దాదాపు వందమంది చుట్టుపట్ల గ్రామాల నుంచి విద్యార్జనకు వచ్చి, వసతి సౌకర్యం లేక బాధ పడుతున్నారని వీరి కొరకు హాస్టల్ అవకాశాన్ని భారత్ సేవక్ సమాజ్‌వారు కల్పించవలెనని కోరుతూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. నారాయణరావు వినతి పత్రాన్ని శ్రీ వాజపేయికి సమర్పించారు.

స్థానిక వీరభద్రస్వామి ఆలయంలో భారత్ సేవక్ సమాజ్ అడ్‌హాక్ కమిటీ సమావేశం జరిగినది కేంద్ర భారత్ సేవక్ సమాజ్ వారికి రాష్ట్ర సమాజ్‌వారు మొత్తం రూపాయల నిధిని శ్రీ వాజపేయికి శ్రీ సంపత్ కుమార్ సమర్పించారు.

# 'అన్ని శిస్తుల, ఋణాల వసూళ్ల నిలుపుదల'

## ప్రభుత్వానికి వరంగల్లు జిల్లా పరిషత్తు ప్రత్యేక అత్యవసర సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, మే 6— వరంగల్లు జిల్లా పరిషత్తు అత్యవసర ప్రత్యేక సర్వసభ్య సమావేశం మొన్న చైర్మన్ శ్రీ వీరపోలు జనార్దనరెడ్డి అధ్యక్షతన జరిగినది.

తొలుత జిల్లాలో కరవు నివారణ పథకాల గురించి సుదీర్ఘమైన చర్చ జరిగినది. చర్చలో శ్రీయుతులు జి. వ్రతాపరెడ్డి, రావూరి వీరయ్య, కె. మధుసూదనరెడ్డి, ఓంకార్, రాసుబ్రహ్మం, ఎస్. ఎస్. రాజు, టి. పురుషోత్తమరావు, ఎం. ఎల్. ఎ లు తదితరులు పాల్గొన్నారు.

కరువునివారణ పథకాలు విజయవంతంగా అమలు చేయడంలో అధికారులు తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా లేవని వీరు విమర్శించారు.

1967-68 లో 2.77 లక్షల ఎకరాలలో సాగు చేయగా, 1,50,599 మెట్రిక్ టన్నుల పంటరాగా, 1968-69, 1969-70, 1970-71 లో వరసగా 1.87 ఎకరాలు, 2.62 ఎకరాలు, 2.77 ఎకరాలలో 77,848, 1,29,040, 1,49,759 మెట్రిక్ టన్నుల పంట వచ్చినది.

అయితే, పై పంటలు రాలేదన్న అంతరస్సును సమాదారం అని ప్రతినిధులు అన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. మాధవరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాల సరఫరా విషయంలో జిల్లా అధికారులకు ఏమీ సంబంధంలేదని. రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరేట్ వారు విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతున్నదని వివరించారు.

వచ్చేసంవత్సరానికి ఈప్రణాళికక్రింద ఎరువులు విత్తనాల సరఫరా క్రమి సంహారక మందులు 35శాతానికు స్వల్పకాలిక ఋణాల ప్రణాళికను సిద్ధంచేశారు.

ఎరువులకు రు 30శాతం. విత్తనాలకు నాలుగులక్షలు క్రిమి సంహారక మందులకు లక్ష రూపాయలను కేటాయించారు.

ఈకరవు ప్రణాళికను విజయవంతం చేయడానికి ఎనిమిది వర్కిళ్ళను ఏర్పాటు చేశారు.

ప్రతివర్కిలు ఒక్కొక్క వ్యవసాయ అధికారి పర్యవేక్షణ కింద వుంటుంది.

వరంగల్లుజిల్లా గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాలకు రు. 7.37 లక్షల ఎల్. ఐ. సి. ఋణాలగురించి సమావేశం తర్చించినది. ఎల్ ఐ.సి.వారు ఈమేరకు తీర్మానం చేయవలసినదిగా కోరినమీదట సొమ్మును వినియోగించడానికి ఎల్. ఐ. సి. విడించిన షరతులను అమోదిస్తూ వీరు తీర్మానించారు.

వరంగల్లు జిల్లా గత మూడు సంవత్సరాలనుంచి దుర్భరమైన దుర్భిక్షానికి గురయిన కారణంగా జిల్లాలో పేద, మధ్య తరగతుల రైతులనుంచి వసూలుచేస్తున్న ఆస్తులను, ప్రమిత్వ ఋణాల ఎమాళ్ళను ఆపుచేయవలెనని వారు ప్రభుత్వాన్ని కోరుతూ ఎకగ్రీవంగా తీర్మానించారు.

అధికారులు ఈ విషయంలో చాలా కఠినంగా ప్రవర్తిస్తున్నారని కూడా వారు ఆరోపించారు.

## హనుమకొండ సమితి సమావేశం

వరంగల్లు మే 6— హనుమకొండ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం మొన్న ప్రెసిడెంట్ శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది.

సమితిలో తీవ్రంగావున్న దుర్భిక్షం గురించి చర్చించి, కరవు నివారణకు సత్వర చర్యలు గైకొనవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీయుతులు నేరళ్ళ వేణుమాధవ్, పి. రామబ్రహ్మం, జె. మల్లారెడ్డి సమితి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## "వరంగల్లుజిల్లాలో నీటి కొరత లేదు"

### కలెక్టరు వివరణ

వరంగల్లు, మే 6— జిల్లా కలెక్టరు శ్రీ కె. మాధవరావు విన్న ఇక్కడి మాట్లాడుతూ వరంగల్లు జిల్లాలో కరవు శిస్తు వసూలును నిలుపుదల చేశామని. రాబోయే శిస్తు వసూలు చురుకుగా కొనసాగుతున్నదని తెలిపారు. మొత్తం రాబోయే శిస్తు రు. 2.42 లక్షలకు ఇంతవరకు రు. 1.55 లక్షలు వసూలయినవి.

సంవత్సరంలో రు. 150లు శిస్తు కట్టేవారు రెండు సంవత్సరములనుంచి బకాయి వుండగా వారిమించి వసూలు చేయాలనుకోవడం ఎక్కువశిస్తు చెల్లించే రైతులు పద్దనుంచి శిస్తు వసూళ్ళను ఆపుచేయాలని మేము అయిన వివరించారు.

వరంగల్లు జిల్లాలో మొత్తం 421 దావులలో పూడికను తీశారని, 251 కొత్త మంచి నీటి బావులను త్రవ్వారని. ఇంకా 355 బావులు త్రవ్వకంలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

కొన్ని గ్రామాలలో పూడిక తీసిన బావులలో నీరు సరిగా దొరకడంలేదని. కొన్ని బావులలో నీరు ఇంకిపోయిందని కూడా ఆయన చెప్పారు.

## సింహాచలంలో అనాస పెంపకం

### మరి 148 ఎకరాలకు విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, మే 6— సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి సంస్థ పథకంకింద సింహాచలం కొండ తరియలలో 110 ఎకరాల పొలంలో (పైన్ ఆపుల్) అనాస పెంపకం జరుగుతున్నది. ఇదిగాక ఇటీవల మరి 143 ఎకరాలలో పైన్ ఆపుల్ పెంపకానికి సంస్థ మంజూరు చేసినది.

ఈ పథకం కింద కొన్ని వందలమంది వ్యవసాయ కార్మికులకు పనిని కల్పిస్తారు. కొంతమంది రైతులకు ఈ

# ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభునాథ్‌గారి పుత్రుడు శ్రీ కేశవ్ మోహన్‌లాల్ చే (సేవకారికి) పంచి పెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీ శంభునాథ్‌కు ఇచ్చారు. 40 సం॥ రాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన విస్వాస్థ్య సేవకు మెచ్చి ప్రఖ్యాతం పంచమను ఇచ్చింది. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేక మంది ఉబ్బసం రోగులు దీర్ఘకాలవ్యాధి పీడితులు కూడా ఈమూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనంపొందారు. ఈ మూలిక కోసం ఇంగ్లీషులో వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్‌లాల్,
పి. బి. నెం. 11463,
కలకత్తా-6.



## శస్త్ర చికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

డా॥ రాయ్
(గవర్నమెంటు రిజిష్టర్డు)

ఐహీన మరియు అనేక ఎధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన జబ్బు నయంగాక విషగుణ చెందిన దీర్ఘరోగులు వెంటనే 22 సం॥ల అనుభవంతో ప్రఖ్యాతి గాంచిన పెక్సు స్పెషలిస్టుచే పంచబడిన తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

నరముల ఐహీనత మందువల్లనే కాక విద్యుత్శక్తి యంత్రములవలన కూడా దాగు చేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

(ఆంధ్రప్రదేశ్‌లో 1950లో స్థాపింపబడినది)
పంచబడును వేళలు:
ఉదయం గం. 8.00 నుండి మ. 1.00
సాయంత్రం గం. 4.00 నుండి రా. 9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్
గాంధీనగర్. అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ-3.
ఫోన్: 74658



నేడే చూడండి!
శ్రీ రామలీలా పిక్చర్స్
రామరాజ్యం
శ్రీమతి సావిత్రి నాయకత్వం
శ్రీ బి. నాగిరెడ్డి నిర్మాత
శ్రీ చక్రపాణి రచయిత
శ్రీ కె. బాబూరావు శ్రీ కె. ప్రభాకర్
లక్ష్మీ పిలింస్
LAKSHMI FILMS



ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
చదవండి



నవ్వుతాను! తప్పకుండా నవ్వుతాను. ఇహనుంచీ మీ జీవితంలో నవ్వులు పండిస్తాను!"
చదువుసంధ్యలు లేని అమాయకుడైన భర్తను లోపించిన తల్లి అనురాగాన్ని కూడా అందించిన ఉత్తమ యిల్లాలు మల్లమ్మ!

తప్పక చూడండి!



యస్.వి. భుజంగరావు సమర్పణ
ఆరియన్ మూవీస్
మల్లమ్మకథ
నిర్మాత: బి. చెంచురామయ్య దర్శకత్వం: కె. ప్రభాకర్ సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
లక్ష్మీ పిలింస్ LAKSHMI FILMS



## భారత తంతి తపాల శాఖ

(భారత ప్రభుత్వము)
హైద్రాబాదు టెలిఫోను జిల్లా
కావలెను
టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్లు

| ఇతర కమ్యూనిటీలు | రిజర్వు కాటిగరీలు ఎస్‌సి. | ఎస్‌టి. | ఎక్స్-సర్వీస్‌మెన్ | ఖాళీల యొక్క అన్‌రిజర్వుడ్ కోటాక్రింద లోగడ రిక్రూట్‌మెంట్‌లో నిమార్కులనివ్వ తి |
|---|---|---|---|---|
| 10 | 2 | 1 | 2 | 76.37 (65%కు తక్కువ పొందిన 03 అభ్యర్థులు దరఖాస్తు చేసుకునవసరం లేదు. |

ఖాళీలు మార్పులకు లోబడివున్నవి.

జీతపు స్కేలు: రు. 150-5-160-8-240-E B-8.280.10.300 అపైన అనుమతి.పబడు అలవెన్సులు.

వయస్సు: 1.7.73 నాటికి 18 మరియు 24 సంవత్సరాల మధ్య. i) షెడ్యూల్డు కులములు/తెగలకు 5 సంవత్సరములు మరియు ii) ఎక్స్ సర్వీస్‌మెన్, తూర్పు పాకిస్తాన్ నుంచి డిస్‌ప్లేస్‌డ్ వ్యక్తులు, బర్మా మరియు శ్రీలంక నుంచి వచ్చిన విద్యాపేక్షితులు, గోవా, దామన్, డియూ నివాసితులు, కెన్యా, ఉగండా, రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాల నుండి వలస వచ్చినవారు మొదలైన ఇతర కేటగిరీలకు అనులుగా వున్న ఆడేశాలప్రకారము గరిష్ట వయోపరిమితి పడిలింపబడును. (iii) ఇంజనీరింగ్ డిప్లొమా హోల్డర్లు కలిగి వున్నవారికి 29 సంవత్సరాల వరకు.

కనీస విద్యార్హతలు:- ఫిజిక్స్ మరియు లెక్కలు పట్టభద్రులుగా కలిగి ఇంటర్మీడియెట్ పైన్స్ లేక సమాన పరీక్ష పాసుకావాలి (లేక) ఫిజిక్స్ మరియు లెక్కలు పట్టభద్రులుగా కలిగి మూడు సంవత్సరములు డిగ్రీ కోర్సు యొక్క మొదటి సంవత్సరం కనీయవంతంగా పూర్తి చేసి ఉండాలి (లేక) కేంద్ర ప్రభుత్వమోచే గుర్తింపబడిన ఇంజనీరింగ్‌లో డిప్లొమాలో ఒకటి పొందివుండాలి (లేక) ఫిజిక్స్ మరియు లెక్కలు పట్టభద్రులుగా కలిగి థ్రీ ఇంజనీరింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసి వుండవలయును.

సెలక్షన్:- పై పరీక్షలలో పొందిన మార్కులపై ఆధారపడి మరియు అత్యధిక విద్యార్హతలు మరియు క్రీడల అర్హతలకు బోనస్ మార్కులు ఇవ్వబడును.

శిక్షణ:- కఠిన శిక్షణ తొమ్మిది మాసములు. ఆ కాలంలో నెలకు రు. 100/-లు స్టైపెండు ఇవ్వబడును. శిక్షణ ఆగస్టు,73లో ప్రారంభింపబడవచ్చు.

సర్వీసు షరతులు:- సామాన్యముగా టెలిబోరియల్ జూనియర్ డివిజన్ లోపలనేవున్న యూనిట్‌లో రిక్రూట్‌మెంటు జరుగును. అయితే భారతదేశములో ఏ ప్రాంతానికైనా బదిలీ చేయవచ్చు. టెలిబోరియల్ ఆర్మీ నియమం 1948లో తెలియపర్చబడిన కాలము మరియు దానిలో ఇవ్వబడిన మినహాయింపుల మేరకు అభ్యర్థులు సి & టి (టెలిబోరియల్ ఆర్మీ) సిగ్నల్ యూనిట్లలో, కొరబడినవారు పనిచేయాలి.

నోటు: దరఖాస్తుదారులు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలో దినిలోనైనా రిజిస్టరు పొంది వుండాలి. దరఖాస్తు ఫారములకు రు. 5/-లు (రు. 1.25 షెడ్యూల్డు కులము/తెగలకు) (వాపసు యివ్వబడనది) ఇండియన్ పోస్టాఫీసులలో దేనికి నైనా చెల్లించి, అందుమీదట పొందిన రశీదు, (ఎపిసి-67 ఫారములో). ఫారములోరికు పెట్టకొనే ప్రతి దరఖాస్తుతో జతపరచి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, టెలిఫోన్స్, హైదరాబాద్-500033 వారి కార్యాలయమునుండి అపీసు పనిచేయు ఏ రోజునైనా పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తులు డిస్ట్రిక్టు మేనేజరు, టెలిఫోన్స్, కందస్వామి లైన్, హైదరాబాద్-500033 వారి కార్యాలయానికి 6-6-1973 నాటికి చేరవలె ఏర్పాటు.

దరఖాస్తు కవరుపై పెద్ద అక్షరాలలో "టెలిఫోను ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకు దరఖాస్తు" అని వ్రాయాలి. davp 711 (3)/73


# దక్షిణ ఆసియాలో అన్యరాజ్యాల పలుకుబడి విస్తరణ యత్నం

## అమెరికా కూడా అందుకు ప్రతీకారంగా చర్యలు గైకొనగలదని నిక్సన్ హెచ్చరిక

వాషింగ్టన్, మే 6—దక్షిణ ఆసియాలో మరేదేశమైనా తన పలుకుబడిని విస్తరించే చేసుకొనడానికి ప్రయత్నించితే ఇతర దేశాలు కూడా తగిన విధంగా తమ పలుకుబడిని పెంచుకొనడానికి యత్నించగలవని హెచ్చరిక ప్రెసిడెంట్ నిక్సన్ కాంగ్రెసుకు పంపించిన నివేదికలో పరోక్షంగా తన్నిస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

ఈ హెచ్చరిక సోవియెట్ రష్యాను ఉద్దేశించి చేసినట్టిదిగా భావిస్తున్నారు. "అన్ని అగ్రరాజ్యాలకు అక్కడ ముఖ్యమైన సంబంధాలున్నాయి" అని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు. స్థానిక ఉద్రిక్తతలలో ఈ సంబంధాలను ముడిపెట్టడం వలన దక్షిణ ఆసియా దేశాలకు ఎట్టి ప్రయోజనం వుండదని ప్రెసిడెంట్ నిక్సన్ హెచ్చరించారు.

ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగ్ సందర్శన తదనంతర జరిగిన షాంఘై సంయుక్త ప్రకటనను ప్రస్తావించారు. ఆసియాలో శాంతి నిరపేక్షణము. అప్రాంతంలో అధిపత్యం సంపాదించడానికి చేసే ప్రయత్నాలు దోహదకరంకావని హెచ్చరించారు.

ఒక దాతిగా పాకిస్తాన్ స్థిరపడాలని అమెరికా కోరుతున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ పేర్కొన్నాడు.

బంగ్లాదేశ్‌ను గురించి ఆయన ప్రస్తావించి, మారిన రిపబ్లిక్ అనేదేశంగా, అర్థవంతంగా స్వయం సమృద్ధిగలదిగా, ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందాలని తాము కోరుకొంటున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్ కాంగ్రెసుకు సమర్పించిన నివేదికలో దక్షిణ ఆసియాను గురించి వివరంగా ప్రస్తావించారు.

నిజానికి ఆసియా, దక్షిణ ఆసియా, ఆఫ్రికాలలో ఉద్రిక్తత పున్నట్టు. అదే విధంగా నూతన అవకాశాలు కూడా పున్నట్టు పేర్కొన్నారు. దక్షిణ ఆసియా వ్యవహారాలకు సంబంధించి పేజీలను కేటాయించారు ఆ నివేదికలో.

ఉపఖండంలో శాంతి, స్వాతంత్ర్యం, సుస్థిరత విషయంలో ఆ ప్రాంతం దేశాల అభిప్రాయాలతో అమెరికా ఏకీభవిస్తున్నదని ప్రెసిడెంట్ నిక్సన్ పేర్కొన్నారు.

ఆ ప్రాంతం దేశాల విషయంలో అమెరికా కాకు ఆర్థికంగా లేదా యుద్ధతంత్రరీత్యా ఆసక్తిలేదని ప్రెసిడెంట్ నిక్సన్ పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో మరొక దేశానికి వ్యతిరేకంగా ఇంకొక దేశంతో సంబంధాలు పెట్టుకొనాలనే ఆసక్తి కూడా అమెరికాకు లేదని ఆయన వివరించారు.

ఉపఖండంలో ప్రాథమిక రాజకీయ వ్యవస్థను మార్చాలనే ఆకాంక్షకూడా అమెరికాకు లేదని ఆయన స్పష్టపరచారు.

అయితే, మరే అగ్రరాజ్యం కూడా ఈ ప్రాంతంలో తన పలుకుబడిని విస్తరించే చేసుకొనడానికి ప్రయత్నించరాదని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

ఆ ప్రాంతంలో ప్రతి దేశం స్వాతంత్ర్యంపట్ల పూర్తి హామీతో సుస్థిరమైన ప్రాంతీయ వ్యవస్థ వుండాలని, అది ఇతర అగ్రరాజ్యాలు ఆ ప్రాంతంలో తమ పలుకుబడిని విస్తరించ చేసుకొనకుండా చూడాలని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

ఇండియాకు వ్యతిరేకంగా ఏకూటంలోను అమెరికా చేరదని, అదే విధంగా ఇండియాకు వ్యతిరేకంగా వున్న విధానాలను అమెరికా అనుసరించదని ఆయన అన్నారు.

చైనాలో సాధారణ సంబంధాల పునరుద్ధరణ ఇండియాకు వ్యతిరేకంగా జరగడం లేదని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

ఇండియాతో తక్కువ సంబంధాలు కలిగివుండాలనే అమెరికా ఆకాంక్షకు ఇది విరుద్ధం కూడా కాదని ప్రెసిడెంట్ నిక్సన్ వివరించారు.

ఈ ప్రాంతంలో మరే ఇతర దేశమైన ప్రత్యేకమైన స్థానం సంపాదించితే, ఇతర దేశాలు కూడా ఇదే విధమైన స్థానంకోసం పని చేయవలసి వస్తుందని ప్రెసిడెంట్ నిక్సన్ హెచ్చరించారు.

ఉపఖండంలో అపరిష్కృతంగా వున్న సమస్యలను గురించి ప్రెసిడెంట్ నిక్సన్ ప్రస్తావించి, షిమ్లా ఒప్పందం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అయితే, ఒప్పందం కింద పురోభివృద్ధి చాల మందగించటంతో వుందని అన్నారు.

వియత్నాంలో తన అనుభవం దృష్ట్యా పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విషయంపట్ల అమెరికాకు సానుభూతి వుందని, ఇది సహజమని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు. నిర్బంధంలోవున్న ఇరుపక్షాలవారిని కూడా విడుదల చేయాలనే ప్రతిపాదనపట్లకూడా అమెరికాకు సానుభూతి వుందని అన్నారు.

### పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి గురించి ప్రెసిడెంట్ నిక్సన్ ప్రస్తావించి, ఇతర దేశాలవలెనే తన స్వాతంత్ర్యాన్ని, భద్రతను పరిరక్షించుకునేహక్కు పాకిస్తాన్‌కు వున్నదని అమెరికా నిస్సహాయమన్నదని అన్నారు. ఉపఖండంలో శాంతి, సుస్థిరతలను మరే ప్రాతిపదికపైనస్థాపించాలని ప్రార్థనపడదన్నారు.

1971లో విధించివేసిన ఆయుధాల సప్లయి ఇండియా, పాకిస్తాన్‌కు తిరిగి కొనసాగించాలని 1973 మార్చిలో నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

ఉపఖండంలో ఆయుధాల పోటీలో తాము పాల్గొనడంలేదని, తమ లక్ష్యంలో మార్పు లేదని ప్రెసిడెంట్ నిక్సన్ అన్నారు.

## రిటైర్డ్ జడ్జికి మరణశిక్ష

### భార్యా బిడ్డలను చంపినందుకు జిల్లా జడ్జి తీర్పు

ధూబ్రి (అస్సాం), మే 6— ధూబ్రి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ జన్మారిలాల్ హన్మారియా, ఒక రిటైర్డ్ జిల్లా సెషన్స్ జడ్జికి భార్యను, ముగ్గురు కుమార్తెలను హత్య చేశారన్న ఆరోపణపై ఐ.పి.సి. 302, 201, సెక్షన్‌ల కింద మరణశిక్ష విధించారు.

జిల్లా సెషన్స్ జడ్జిగా పనిచేసి రిటైరయిన రాజ్‌ఖోవా 1970 ఫిబ్రవరి పదవ తేదీన, తన భార్య శ్రీమతి పుకుండేశ్వరి షోవాను, పెద్ద కుమార్తె నిర్మల్ రాజ్‌ఖోవాను ఇనుప కడ్డీలతో కొట్టి చంపాడని, వారి శరీరాలను తమ అధికార నివాస భవనం ఆవరణలో పూడ్చిపెట్టాడని ప్రాసిక్యూషన్‌వారి కథనం.

రాజ్‌ఖోవా 1970 ఫిబ్రవరి 25వ తేదీన గౌహతి కాలేజీలో చదువుతున్న చిన్న కుమార్తెను ఇరుపురిని పిలిపించి చంపివేసి ఆవరణలోనే పూడ్చిపెట్టాడని ప్రాసిక్యూషన్‌వారి కథనం.

రాజ్‌ఖోవా 1970 ఫిబ్రవరి 25వ తేదీన గౌహతి కాలేజీలో చదువుతున్న చిన్న కుమార్తెను ఇరువురిని పిలిపించి చంపివేసి ఆవరణలోనే పూడ్చిపెట్టాడని ప్రాసిక్యూషన్‌వారి కథనం.

## కేరళ ఆహార పరిస్థితి

### రాష్ట్ర మంత్రులతో ప్రధాని ఇందిర చర్చలు

కొచ్చిన్, మే 6— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఇక్కడ కేరళ మంత్రులతో రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి చర్చించారు.

ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్, ఆహార మంత్రి శ్రీ పాల్ సి. మణి, హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్‌లు ప్రధానితో రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి వివరించారు.

ఈ చర్చల అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పత్రికలవారితో మాట్లాడుతూ కేరళలో ఆహార సమస్యను తాము జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని, కేరళకు సాధ్యమైనంత మేరకు సహాయం అందజేయగలమని చెప్పారు.

## చిత్తరంజన్‌లో ఏడుగురి మృతి

### ట్రాన్స్‌ఫార్మర్ పేలిన ఫలితంగా

అసన్‌సోల్, మే 6— చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్‌లో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో సహా మొన్న జరిగిన రెండు ప్రమాదాలలో ఏడుగురు చనిపోయారు. అదుగురికి గాయాలు తగిలాయి.

లోకోమోటివ్ వర్క్స్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు, ఒకరు ఆసుపత్రిలో చనిపోయారు.

గాయాలు తగిలిన వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగావుందని లోకోమోటివ్ వర్క్సు వర్గాలు పేర్కొన్నాయి. ట్రాన్స్ ఫార్మర్ పేలిపోవడంతో సాధారణ పని స్థంభించిపోయింది. దీనివల్ల మొత్తం చిత్తరంజన్ టౌన్‌షిప్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## అవామీలీగ్ నాయకులకు బెదరింపు లేఖలు

ఢాకా, మే 6 — అధికారు అవామీలీగ్ పార్టీ నాయకులు పలువురికి బ్లాక్ డిపెంబర్ సంస్థ నుంచి బెదరింపు లేఖలు వచ్చినవని బంగ్లాదేశ్‌వని దినపత్రిక ద్వారా తెలుస్తున్నది.

కడపిన నెలలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి హత్యా ప్రయత్నం నుంచి తప్పించుకున్న ఒక అవామీయూత్ లీగ్ సభ్యులకు వచ్చిన ఇట్టి లేఖ నకలును వార్తా పత్రిక ప్రచురించింది.

"ఒకసారి బ్రతికి బయటపడ్డావు. మరొక సారి అలా తప్పించుకొనలేవు. పోలీసులు నిన్ను కాపాడలేరు" అని ఆ లేఖలో వున్నది.

## శ్రీ వై.వి. కృష్ణారావు హర్షం

హైదరాబాద్ మే 6— ప్రైవేటు యజమాన్యాల క్రిందవున్న సాంఘిక సంక్షేమ గురుకుల సంక్షేమ హాస్టళ్ళను ప్రభుత్వం తీసుకున్నందుకు హర్షం వ్యక్తంచేస్తూ శాసన మండలి సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు నిన్న ఒక ప్రకటన చేశారు.

# నాట్ విమానాల కొనుగోలుకు పెక్కు విదేశాల ముందంజ

### లోకసభలో రక్షణోత్పత్తుల శాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 6— ఇండియాలో తయారవుతున్న "నాట్" విమానాల కొనుగోలుకు సంబంధించి కొన్ని విదేశాలు జరుపుతున్న ప్రాథమిక విచారణలు అందాయని రక్షణోత్పత్తుల శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా మొన్నలోకసభలో తెలియజేశారు.

దేశ శ్రేయస్సు దృష్ట్యా ఆ దేశాల పేర్లను తెలియపరచడంలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ విమానాలను విదేశాలకు సరఫరాచేసే శక్తి ఇండియాకు వున్నదని ఆయన అన్నారు.

### 419 చలన చిత్రాల నిర్మాణం

1972 వ సంవత్సరంలో ఇండియాలో 419 చలన చిత్రాలు నిర్మించారని రాజ్యసభలో నేడు తెలిపారు.

వీటిలో 413 చిత్రాలకు సిఎస్ సెన్సార్ బోర్డు సర్టిఫికెట్లు లభించాయి. అవు చిత్రాలను తిరస్కరించడం జరిగింది.

### నాణ్యత తక్కువగావున్న చిన్న కార్ల ఉత్పత్తి

దేశంలో నాణ్యత తక్కువగావున్న చిన్నకార్లను ఉత్పత్తి చేయడంపట్ల ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తున్నట్టు మొన్న లోకసభలో భారీ పరిశ్రమల శాఖ డిప్యూటి మంత్రి శ్రీఎస్. ప్రసాద్, శ్రీ బి.ఎస్. కోటి ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

ఇండియాలో తయారయ్యే కార్లను పరీక్ష చేయడానికి అహ్మద్‌నగర్‌లోగల వాహనాల పరిశోధన అభివృద్ధి సంస్థ కలుగజేస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలనే ప్రతిపాదన ఒకటి వున్నట్లు ఆయన చెప్పారు.

### ఫిలిమ్‌కౌన్సిల్ ఏర్పాటు యోచన

ప్రభుత్వ రంగంలో ఫిలిం కౌన్సిల్‌ను, జాతీయ ఫిలిం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి సంబంధించి ప్రభుత్వం పథకాన్ని రూపొందిస్తున్నది.

సమాచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీధరిడు వీర్‌సిన్హా నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని తెలిపారు.

ఈ రెండు సంస్థలద్వారా దేశంలోని చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

### నూలు సరఫరా సమస్య

ఏప్రిల్‌నుంచి జూన్ వరకు వికేంద్రీకరణ రంగానికి నూలు కేటాయింపులు వారం రోజులలో జరుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. దబోపాధ్యాయ తెలిపారు.

తమ మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, రాష్ట్రాలకు ఇప్పటి వరకు 70 లక్షల కిలోల నూలు విడుదల చేశామని, అందులో 30 లక్షల కిలోల వెత కార్మికులకు చేరేలా అన్నారు.

114 విద్యుచ్ఛక్తి జనరేటర్లు దిగుమతికి లైసెన్సులు ఇచ్చినట్టు కూడా ఆయన చెప్పారు.

### అయిదవ ప్రణాళికలో 3 కోట్ల 30 లక్షల టన్నుల సిమెంటు

అయిదవ పంచవర్ష ప్రణాళికాకాలంలో మూడుకోట్ల 30 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తిచేయాలన్న లక్ష్యాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్టు తెలుస్తున్నది.

ఈ ఉత్పత్తి ప్రస్తుత స్థాయికన్నా 10.2 లక్షల టన్నులు ఎక్కువ.

## "బంగ్లాను గుర్తిస్తేనే భుట్టోతో చర్చలు"

### ముజిబ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 6— బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించనంతవరకు, భుట్టోతో తన చర్చలకు అవకాశం లేదని బంగ్లా ప్రధాని షేక్ ముజిబ్ అన్నారు.

నార్వేజియన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ, ఉపఖండంలో వాస్తవాన్ని పాకిస్తాన్ ఇంకా గుర్తించవలసివుందని అన్నట్టు బంగ్లా రేడియో పేర్కొన్నది.

బంగ్లాదేశ్ విదేశాంగ విధానాన్ని గురించి ఆయన వివరిస్తూ తమదేశం అందరితో స్నేహంగా వుండాలని కోరుకున్నదని, ఎవరితోను శత్రుత్వం కొనసాగించలేదని ముజిబ్ అన్నారు.

ఆహార రంగంలో స్వయంసమృద్ధిని సాధించుకోవాలన్న తమ కోరికను ఆయన పునరుద్ఘాటించారు. 25 సంవత్సరాలుగా పాకిస్తాన్ వలన పాలనకింద దేశ అర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైందని అన్నారు.

పాక్ ద్వి పరిపాలకులు బంగ్లాదేశ్‌ను తమ మార్కెట్‌గా వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు.

"బలాత్కారమరణాలు మానుకోవాలని, కమ్యూనికేషన్ సౌకర్యాలను, ఆహార గిడ్డంగులను ధ్వంసంచేసి కిరాతక కృత్యాలు జరిపారు. వారు మా స్నేహితులు మానవత్వంగంచేసి, మమ్ములను దోచుకున్నారని" ముజిబ్ అన్నారు.

విముక్తి పోరాటంలో ఇండియా చేసిన సహాయానికి ముజిబ్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల పొత్తులో ముసలం

### చర్చలకై సి.పి.ఐ. నాయకులకు సిద్ధార్థశంకరరే ఆహ్వానం

కలకత్తా, మే 6— తమతో కుదుర్చుకొన్న రాజకీయ సయోధ్యను రాష్ట్ర కాంగ్రెసు పార్టీ కిలోదికాలు ఇస్తున్న ఇటీవల దొరణి పట్ల కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ ధోరణి హుగ్లీనది వంతెన కమిషన్ చైర్మన్ పదవినుంచి ప్రముఖ సి. పి. ఐ. నాయకుడు శ్రీ పణిసన్యాల్‌ను తొలగించడంగా పరిణమించింది. "మన పార్టీని అప్రతిష్ఠపాలు జేసే వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి పాల్పడడంగాను పరిణమించిందని కూడా విమర్శించింది.

ఈ ధోరణిని అరికట్టకపోతే అప్పుడాయ ప్రజాస్వామ్యవాదుల సంఘటనకు చెందిన కమిటీలో వుండడంవల్ల, ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఎలయెన్స్ కూడవలసి ఉన నాయకత్వం పదవిని వుంచుకొనడం వల్ల ప్రయోజనం వుండదని కార్యవర్గం భావిస్తున్నట్టు కూడా పేర్కొన్నది.

కార్యవర్గం సమావేశం అనంతరం పార్టీ కార్యదర్శి శ్రీ గోపాలబెనర్జీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రే చేసిన వ్యాఖ్య కమ్యూనిస్టుపార్టీపై మార్క్సిస్టులు చేస్తున్న విస్తృత ప్రచారానికి ప్రతిధ్వనివలె వున్నదని, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ లమధ్య పొత్తును ధ్వంసం చేయడానికి కాంగ్రెసు పార్టీ అనుసరిస్తున్న ఈ ధోరణికి ముఖ్యమంత్రి వ్యాఖ్యతో ఒక రూపం వచ్చిందని కూడా అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ పక్షంలో ఇష్టాగోష్టిగా జరిపిన సమావేశంలో "కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసుతో కలుసుకొని శాసనసభలోకి వచ్చింది" అని వ్యాఖ్యానించినట్టు ముఖ్యమంత్రి శ్రీ రే ఇటీవల శాసన సభలో ప్రకటించారు. శ్రీ పణ్యాల్ తొలగింపుపై సభలో ఒక ప్రకటనచేస్తూ అలా అన్నారు.

అపార్థాలు ఎలా వచ్చాయో పరిశీలించడానికిగాను ఈ నెల 9, 10 తేదీలలో చర్చలకు రావలసిందిగా ముఖ్యమంత్రి ఆహ్వానించినట్టుకూడా శ్రీ గోపాలబెనర్జీ అన్నారు.

## పైకియాట్రిస్టు ఆఫీసులో చోరీ

### వైట్‌హౌస్ సలహాదారుని పాత్రపై శిక్షపొందిన నేరస్తుని వెల్లడి

లాస్‌ఎంగెల్స్, మే 6— డాక్టర్ లేవియల్ ఎల్స్బర్గ్‌కు చికిత్సచేస్తున్న పైకియాట్రిస్టు కార్యాలయంలో చోరీజేయ పలసిందిగా వైట్ హౌస్ సలహాదారు ఉత్తర్వు చేసినట్టు వాటర్‌గేట్ ఖైదీలో శిక్షవిధించబడి హోవర్డ్ హంట్ పెడరల్ గ్రాండ్ జ్యూరియందు చెప్పాడు. సి. ఐ. ఎ. తనకు కేమెరా ఇచ్చిందని, దొంగలకు అవసరమైన ముసుగులను సమకూర్చి చేసిందని చెప్పాడు. అమెరికా రక్షణ శాఖ రహస్య పత్రాల కేసులో విచారణ జరిపిన జడ్జి విడుదల చేసిన సాక్ష్యంలో ఈ విషయం వెల్లడయింది.

ప్రెసిడెంట్ నిక్సన్ సలహాదారు జాన్ ఇర్లిచ్‌మాన్‌కు అసిస్టెంట్‌గా వున్న బర్గ్లర్ గ్రాగ్, దొంగతనం వ్యవహారం అంగీకరించారని. ఇందుకు అవసరమైన సొమ్మును గోర్డాన్ లిడ్డికి ఇచ్చారని కూడా హంట్ వెల్లడించాడు.

సైకియాట్రిస్టు ఆఫీసు కార్యాలయంలోకి చొరబడడానికి ఇద్దరు క్యూబన్స్ సహాయపడ్డారని కూడా హంట్ వెల్లడించాడు. ఈ ఇద్దరు క్యూబన్‌లే వాటర్‌గేట్ వ్యవహారంలో డెమొక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యాలయంలోకి చొరబడడానికి సహాయపడ్డారు. వారిని ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

ఈ ఇద్దరు క్యూబన్‌లు డాక్టర్ లూయిస్ ఫిల్డింగ్ కార్యాలయంలో 1971 సెప్టెంబర్ మూడవ తేదీన దొంగతనంగా ప్రవేశించినవారు. వర్గీకరణ సంబంధించిన ఫైల్స్‌ను తమగుర్తుగలేకపోయారు. ఆ ఫైల్స్ అక్కడ లేవు.

ఇద్దరు క్యూబన్స్‌తోపాటు మాజీ సి. ఐ. ఎ. ఏజెంట్ బార్కర్‌కూడా డాక్టర్ ఆఫీసులోకివెళ్ళారు. తమకు అవసరమైన పత్రాలు లభించలేదని, తదుపరి సి. ఐ. ఎ. సైకియాట్రిస్టు విభాగం కొన్ని పత్రాలను తయారుచేసిందని అన్నారు.

"దురాక్రమణదారులు మాకు ఇళ్ళను, కమ్యూనికేషన్ సౌకర్యాలను, ఆహార గిడ్డంగులను ధ్వంసంచేసి కిరాతక కృత్యాలు జరిపారు. వారు మా స్నేహితులు మానవత్వంగంచేసి, మమ్ములను దోచుకున్నారని" ముజిబ్ అన్నారు.

## హస్తకళా వస్తువుల ఎగుమతి వ్యాపారం

కొచ్చిన్, మే 6— హస్తకళా వస్తువుల ఎగుమతి ద్వారా 1971-72 లో ఇండియా 98 కోట్ల రూపాయలు సంపాదించినదని, వర్తమాన, ఆర్థిక సంవత్సరంలో 113 కోట్ల రూపాయలకు పెరగవచ్చునని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎన్. ధార్జి మొన్న ఇక్కడ ప్రకటించారు.

కేరళ ప్రభుత్వానికి చెందిన హస్తకళాభివృద్ధి సంస్థ షోరూమ్ "కయిరాలి"కి ప్రారంభోత్సవంచేస్తూ అలా అన్నారు.